teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 166 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 10 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## 11 వేల మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేత

ఎల్బీ స్టేడియంలో అట్టహాసంగా నియామక పత్రాల జారీ కార్యక్రమం



## జాబ్ నోటిఫికేషన్లపై సర్కార్ సంచలన నిర్ణయం

**ఎస్సీ కమిషన్ నివేదిక వచ్చిన తర్వాతే కొత్త నోటిఫికేషన్లు**


**24 గంటల్లో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు.. 60రోజుల్లో నివేదిక**

**అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి**



**తెలంగాణలో కొత్త జాబ్ నోటిఫికేషన్లపై ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్సీ కమిషన్ నివేదిక వచ్చిన తర్వాతే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు.**

హైదరాబాద్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): 24 గంటల్లో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని, 60 రోజుల గడువులోపు కమిషన్ తన నివేదికను సమర్పించేలా చూడాలని అధికారాలకు సూచించారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికన తీసుకొని కమిషన్ నివేదిక తయారు చేయాలని సీఎం కోరారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్ట్ తీర్పు నేపథ్యంలో రాష్ట్ర కేబినెట్ పలుమార్లు సమావేశమయింది. ఉత్తమ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయగా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని సబ్ కమిటీ తీర్మానించింది. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్, సబ్ కేబినెట్ సభ్యులంతా సమావేశమయ్యి ఈ నిర్ణయం తీసుకున్నారు.



## భారీ వర్షాలతో 28 జిల్లాల్లో 79,574 ఎకరాల్లో పంట నష్టం

**రైతులకు పరిహారం కింద రూ. 79.57 కోట్ల నిధులు విడుదల**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారికంగా ప్రకటన**

హైదరాబాద్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 6 వరకు కురిసిన అతి భారీ వర్షాల వలన రాష్ట్ర వ్యాప్తంగా 28 జిల్లాలలో 79,574 ఎకరాల్లో పంట నష్టం సంబవించినట్లు అధికారులు నిర్ధారించారు. కాగా పంట నష్టానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కేవలం నెల రోజుల వ్యవధిలోనే

మిగతా 2 లో



## రైతు బంధు.. రాబందుల పాలు

**రైతుబంధు పేరుతో భారీ కుంభకోణం**




**లేని భూమిని ఉన్నట్లు పాస్ పుస్తకాల సృష్టి**

**అరెస్ట్ అయిన తహసీల్దారు, ధరణీ ఆపరేటర్**



సూర్యాపేట, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రైతుబంధు పేరుతో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. లేని భూమిని ఉన్నట్లు చూపించి పాస్ పుస్తకాలు ఎమ్మార్వో జయశ్రీ సృష్టించారు. ఈ కుంభకోణానికి ధరణి ఆపరేటర్ జగదీష్ సహకరించారు. విషయం

మిగతా 2 లో



## ధాన్యం అమ్మిన డబ్బులు 3రోజుల్లోనే అకౌంట్లో జమ చేస్తాం

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడి**

నల్గొండ జిల్లా, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం అమ్మిన డబ్బులు మూడు రోజుల్లోనే వారి బ్యాంకు అకౌంట్లో జమ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్రంలోనే మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గత

మిగతా 2 లో



## రాష్ట్రంలో బతుకమ్మ.. బతుకమ్మ పండగ లాగా లేదు

**పండుగల వేళ బుల్డోజర్లతో భయానక వాతావరణం**

**రేవంత్ రెడ్డి సర్కార్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్**

హైదరాబాద్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో బతుకమ్మ.. బతుకమ్మ లాగా లేదు. దసరా.. దసరా లాగా లేదు. ఈ పండుగల వేళ బుల్డోజర్లతో భయానక వాతావరణం సృష్టించారని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా

మిగతా 2 లో

## ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు

**ఈ నెల 14 నుంచి జారీకానున్న హాల్ టికెట్లు**



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల 21 నుంచి 27వరకు నిర్వహించనున్నారు. పరీక్షలు మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు

మిగతా 2 లో



**7,034 కి.మీ మేర సీవరేజీ పైపులైన్ నెట్‌వర్క్**

## మూసి నదిలోకి మురుగు కట్టడికి చర్యలు

**మరోవైపు కొత్త సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు**

**కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర సర్కారు ప్రతిపాదనలు**

హైదరాబాద్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): మూసీ ప్రక్షాళనలో భాగంగా మురుగు నీరు చేరకుండా కట్టడి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. రూ. 17,212.69 కోట్ల అంచనా వ్యయంతో హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్‌కు రూపకల్పన చేసింది. కేంద్ర ప్రభుత్వ

మిగతా 2 లో




## బెంగుళూర్ విపత్తు నిర్వహణ అధికారులతో హైడ్రా సమావేశం

**వరదల నిర్వహణపై చర్యల గురించి తెలుసుకున్న కమిషనర్**

హైదరాబాద్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములను కబ్జా కోరల నుండి కాపాడటానికి ప్రత్యేక హైడ్రా కమిషన్ ఏర్పాటు చేయబడిన విషయం

మిగతా 2 లో



## ప్రధాని అధ్యక్షతన ఢిల్లీలో కేబినెట్ సమావేశం

**కేంద్ర కేబినెట్ భేటీ నిర్ణయాలపై సర్వత్రా నెలకొన్న ఆసక్తి**

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ విజయం సాధించిన ఎన్డీయే ప్రభుత్వం కీలక నిర్ణయాలను తీసుకుంటుంది. ఈ క్రమంలో బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన ఢిల్లీలో కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు హాజరయ్యారు. మహారాష్ట్ర, జారండ్ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో జరుగుతున్న కేంద్ర కేబినెట్ భేటీలో తీసుకునే నిర్ణయాలపై ఆసక్తి నెలకొనగా సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

మిగతా 2 లో

## ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కాకుండానే ఉద్యోగాల భర్తీ..?

**ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మందకృష్ణ మాదిగ**



హైదరాబాద్, అక్టోబర్ 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. వర్గీకరణ చేయకుండానే 11 వేల టీచర్ పోస్టులు

మిగతా 2 లో



## పండుగ వేళ టిజిఆర్టిసీ ప్రయాణికులకు షాక్

**స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లు**

హైదరాబాద్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): పండుగ వేళ ప్రయాణికులకు షాకింగ్ న్యూస్ చెప్పింది టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం. దసరా వేళ స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెట్టేందుకు సిద్ధమైంది. దసరా రద్దీ దృష్ట్యా స్పెషల్ బస్సులు నడుపుతున్నామని ప్రకటించిన ఆర్టీసీ, ఆ బస్సుల్లో ప్రత్యేక ఛార్జీలు ఉంటాయని స్పష్టం చేసింది. దసరా రద్దీ నేపథ్యంలో ప్రత్యేకంగా 6,300 బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ ఎంపీ సజ్జనార్ ప్రకటించారు. అలాగే మహాలక్ష్మి స్కీమ్

మిగతా 2 లో

తీన్మార్
తెలుగు దినపత్రిక

# డ్రాగన్ ను అడగడుగునా అడ్డుకుంటూ....

భారత్‌కు దాయాది దేశం పాకిస్తాన్ తలనొప్పిగా మారింది. ఉగ్రవాదులను, చొరబాట్లను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ భారత్‌లో అలజడికి ప్రయత్నిస్తోంది. ఐదేళ్లుగా మరో పొరుగు దేశం చైనా కూడా తన చర్యలతో భారత్‌ను కవ్విస్తోంది. తరచూ సరిహద్దులు మారుస్తూ.. మ్యాప్‌లు విడుదల చేస్తోంది. గాల్వన్‌లో అయితే చొరబాటుకు ప్రయత్నించింది. భారత సైన్యం దానిని తిప్ప కొంట్టింది. అప్పటి నుంచి చైనా భారత్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అప్పటి నుంచి భారత్‌ను కవ్విస్తోంది. దీంతో మోదీ కూడా చైనాకు చెక్ పెట్టే చర్యలు మొదలు పెట్టారు. పలు చైనా యాప్‌లను బ్యాన్ చేసి కోట్ల రూపాయల ఆదాయానికి గండి కొట్టాడు. చైనా తయారీ వస్తువుల దిగుమతిపై ట్యాక్స్‌లు పెంచారు. చాలా వరకు దిగుమతులు తగ్గించారు. ఈ నేపథ్యంలో చైనా దొడ్డిదారిన భారత్‌పై నిఘా పెడుతోంది. మనతో సన్నిహితంగా ఉండే, శ్రీలంక, మాల్దీవులను మచ్చిక చేసుకుని సరిహద్దుల్లో నిఘా పెంచుతోంది. ఇక భారత సరిహద్దుల్లో అనేక నిర్మాణాలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా చైనా ఎత్తుకు పైఎత్తులు వేస్తోంది.పొరుగు దేశాలపై నిఘా కోసం చైనా ప్రత్యేకంగా బెలూన్లు తయారు చేసి వినియోగిస్తోంది. తాజాగా ఈ బెలూన్లను కూల్చివేసే అంశంపై భారత వాయుసేన దృష్టిపెట్టింది. దాదాపు 15 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణిస్తున్న వస్తువులను కూల్చడంపై ఎయిర్‌ఫోర్స్ కమాండోలకు శిక్షణ ఇచ్చింది. అత్యంత ఎత్తులో ఉన్న బెలూన్లను కూల్చే ఆపరేషన్‌లో రఫేల్ యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. దీనిలో ఉపయోగించిన బెలూన్లకు పేలోడ్‌ను కూడా అమర్చారు. దీనిని 55 వేల అడుగుల ఎత్తులో ఒక క్షిపిణిని ప్రయోగించి కూల్చేశారు. దీంతో గగనతలంల నిదానంగా కదిలే భారీ టార్గెట్లను కూడా కూల్చే సత్తాను భారత్ ఏర్పాటు చేసుకుంది. ఇక డ్రాగన్ కంట్రీ చైనా 2023 నుంచి నిఘా బెలూన్లను ప్రయోగిస్తోంది. అమెరికాలో దక్షిణ కరోలినా గగనతలంల ఓ నిఘా బెలూన్ ప్రత్యక్షమై సంచలనం సృష్టించింది. నాడు అమెరికా యుద్ధ విమానం ఎఫ్?22 సాయంతో దీనిని కూల్చారు. ఆ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై చైనా నిఘా బెలూన్లు కనిపించాయి. భారత్‌లో కూడా త్రివిద దళాల కమాండ్ ఉన్న అండమాన్ నికోబార్ దీవులపైనా కనిపించాయి. మరో వైపు క్వాడ్‌లో ఆతిథ్య అమెరికాతో పాటు భారత్, ఆస్ట్రేలియా, జపాన్‌లకు సభ్యత్వం ఉంది. జో బైడెన్, మోదీతో పాటు ఆస్ట్రేలియా, జపాన్ ప్రధానమంత్రులు ఆంథోని అల్బెనీస్, ఫ్యుమియో కిషిడ ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. సుమారు మూడు గంటల పాటు ఈ సమ్మిట్ కొనసాగింది. పలు అంశాలు ఇందులో చర్చకు వచ్చాయి.సభ్య దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో–పసిఫిక్ రీజియన్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వడం, ఆరోగ్య భద్రత, విపత్తుల నిర్వహణ, సరిహద్దుల భద్రత, మౌలిక సదుపాయాల కల్పన, వాతావరణ మార్పులు, సైబర్ సెక్యూరిటీ అంశాలపై చర్చించారు.ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తత పరిస్థితులు, ఘర్షణలతో సతమతమౌతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో క్వాడ్ సదస్సు ఏర్పాటు కావడం అత్యవసరమని ప్రధాని మోదీ అన్నారు. సభ్య దేశాల సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను పరస్పరం గౌరవించుకోవడం, వివాదాలను శాంతియుత వాతావరణంలో పరిష్కారించుకోవడానికి చర్చలే శరణ్యమని చెప్పారు. స్వేచ్ఛా వాణిజ్యం, సమ్మిళిత, సుసంపన్నమైన ఇండో–పసిఫిక్ రీజియన్‌ను నెలకొల్పుకోవాలనేదే క్వాడ్ భాగస్వామ్య దేశాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మిగిలిన దేశాలకు క్వాడ్ ఓ దిక్సూచిగా మారుతుందని మోదీ వ్యాఖ్యానించారు. సమావేశం అనంతరం జో బైడెన్, మోదీ, ఆంటోనీ అల్బెనీస్, ఫ్యుమియో కిషిడ.. జాయింట్ స్టేట్‌మెంట్ విడుదల చేశారు. దక్షిణాసియా రీజియన్‌లో తరచూ సరిహద్దు జలాల్లోకి ప్రవేశిస్తూ ఉద్రిక్తతలకు కారణమౌతోన్న చైనాను అడ్డుకోవడానికి ప్రత్యేకంగా ఓ వ్యవస్థను తెర మీదికి తీసుకుని రావాలని నిర్ణయించారు. క్వాడ్ అట్ సీ షిప్ అబ్జర్వర్ మిషన్‌కు రూపకల్పన చేయాలని ప్రతిపాదించారు. యూఎస్ కోస్ట్ గార్డ్, భారత్ కోస్ట్ గార్డ్, జపాన్ కోస్ట్ గార్డ్, ఆస్ట్రేలియన్ బోర్డర్ ఫోర్స్‌కు ఇందులో భాగస్వామ్యాన్ని కల్పిస్తారు. తీర ప్రాంతాల సరిహద్దు జలాల భద్రత కోసం ఈ తరహా వ్యవస్థ ఏర్పాటు కావడం అనేది ఇదే తొలిసారి. ఇంటర్ ఆపరేబిలిటీని మెరుగుపరచడం, సముద్ర జలాల భద్రతను మరింత పటిష్ట పర్చడం, ఇండో–పసిఫిక్ రీజియన్ పరిధిలో మున్ముందు మరిన్ని జాయింట్ ఆపరేషన్/మిషన్‌లను చేపట్టాలని నిర్ణయించారు. క్వాడ్ భాగస్వామ్య దేశాల మధ్య ఎయిర్‌లిఫ్ట్ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కొత్తగా క్వాడ్ ఇండో–పసిఫిక్ లాజిస్టిక్స్ నెట్‌వర్క్ పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని నిర్ణయించారు. సీ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను ఈ రీజియన్ అంతటా మరింత వేగంగా విస్తరింపజేయడానికి క్వాడ్ పోర్ట్స్ ఆఫ్ ది ఫ్యూచర్ పార్టనర్‌షిప్‌కు నాంది పలికారు. భారత్ చైనాకు చెక్ పెట్టేలా గగణతలంలో పేల్చే పరిజ్ఞానం సొంతం చేసుకుంది.

# మైనార్టీల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది

♦ 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి
♦ రాష్ట్ర ఆవాజ్ ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్



ఆత్మకూర్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): ఆత్మకూరులో ఎంజి గార్డెన్ లో అవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యములో రౌండ్ టేబుల్ సమావేశానికి గాయశోద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశములో రాష్ట్ర అవాజ్ ఉపపాధ్యక్షులు యండి జబ్బార్ మాట్లాడుతూ నేడు మైనార్టీ ల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 12శాతం రిజర్వేషన్ అమలు చెయ్యలేదు 4శాతం రిజర్వేషన్ కోర్టులో నడుస్తుంది. ఈ దేశములో వాక్ఫు ఆస్తులు అన్యాక్రాంత మౌతున్న అధికారులు పట్టించుకోవడములేదు. అధికారులు వెంటనే కాపాడాలి. ఆత్మకూరులో పాత స్మశానములో నుండి రోడ్ వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి అధికారులు వెంటనే పట్టించుకోవాలి. పట్టణప్రాంతాల్లో నివాస గృహాలు లేక అద్దె చెల్లించక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి పక్కగృహాలు ఇవ్వాలి. ముస్లిం యువకులకు కార్పొరేషన్ ఫైనాన్ ద్వారా 2 లక్షల లోన్లు ఇవ్వాలి. చిరువ్యాపారాస్తులకు బెశరత్ గా లోన్లు ఇవ్వాలి ప్రతి సం జరిగే బర్జెట్ లో మేమేంతో మాకు అంత బడ్జెట్ కేటాయించి మ మా వాటా మాకు దక్కాలని కోరారు లేని పక్షములో అవాజ్ కమిటీ ఆధ్వర్యములో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అవాజ్ జిల్లా కార్యదర్శి యండి ఖాజా మాట్లాడుతూ ముస్లింలు రోజు వారి జీవనం కష్టంగా గడుపుతున్నారని వారికి చిరు వ్యారస్తులకు లోన్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమములో యండి ముజహిద్ యండి ఫయాజ్ యండి సిరాజ్. భారతీయుడు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- ఎన్నికలు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ హయాంలోనే న్యాయం
- గ్యాస్ సిలిండర్ల ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ
- మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి



ఆత్మకూర్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): అన్ని వర్గాల పార్టీలకు అతీతంగా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం రోజు వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంగ్రామంలో బాలకృష్ణపూర్ మరియు స్థానిక ఆత్మకూరు ఎంపిడిఓ కార్యాలయంలో 32 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. అలాగే 347 మంది లబ్ధిదారులకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ల ప్రొసిడింగ్ పత్రాలను లబ్ధిదారులకు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పథకాన్ని తీసుకువచ్చి రైతుల కలలో వెలుగు తీసుకొచ్చిందని ఆత్మకూర్ మండలంలో 4175 మంది రైతులకు 36 కోట్ల రుణమాఫీ జరిగిందని అందరికీ రుణమాఫీ వర్తించే విధంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో పేదలకు సముచిత స్థానం ఇచ్చే విధంగా తోడ్పాటు చేస్తుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్, కౌన్సిలర్లు చెన్నయ్య, మండ్ల రామకృష్ణ, ఎంపిటిఓ సుజాత, తహసిల్దార్ చాంద్ పాషా, కల్లుగీత కార్మిక చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయచూర్ పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ వారితోపాటు లబ్ధిదారులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలిచ్చిన వారికి పొజిషన్ చూపించాలి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



ఆత్మకూర్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో 2008లో సర్వే నంబర్ 281/2నుండి 288/2 వరకు 16 ఎకరాల స్థలాన్ని పేదలకు 12 00 పట్టాలు ఇచ్చారని వారికి స్థలాలు చూపించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జబ్బర్ మాట్లాడుతూ పొజిషన్ చూయించాలని ఆత్మకూర్ టౌన్ లో ఇంటికి రాయుల కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి పొజిషన్ చూయించి పేదలకు న్యాయం చేయాలని అన్నారు. ఇండ్ల స్థలాల కోసం అనేకమార్లు అధికారులను అడగడం జరిగిందని ఈ విషయంపై పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్. రాజు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిఎస్ గోపి భారతీయుడు రాములు సామెల్ వెంకటేష్ కృష్ణయ్య మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాన్షిరాం 18వ వర్థంతి సందర్భంగా ఘన నివాళులు



ములుగు, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): బహుజన రాజ్యాధికార దిక్సూచి, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం 18వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ములుగు బస్ స్టాండ్ అంబేద్కర్ బొమ్మ దగ్గర నిర్వహించి తదనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ
బహుజనుల బ్రతుకులు మారాలంటే రాజ్యాధికారం తోనే సాధ్యమని అన్నారు. రాజ్యాధికారానికి దూరంగా ఉన్న జాతుల మీద ఇప్పటికీ దాడులు, అవమానాలు, కుల వివక్షత జరుగుతూనే ఉంటాయని అన్నారు. మన బహుజనుల బ్రతుకులు మారాలంటే మాన్యవర్ కాన్షీరాం పనివిధానాన్ని ప్రతి ఒక్కరూ జనాలలోకి తీసుకెళ్ళి వారిని రాజ్యాధికారం సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గంగవేణి మనికాంత్ ముదిరాజ్, ములుగు పట్టణ ఉపాధ్యక్షులు రాగిడి మహేష్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బానోత్ సోను నాయక్, మండల కమిటీ కార్యదర్శి గొగ్గలి రమేష్, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో ఉద్యోగం సాధించిన వెల్టూర్ యువతి

- ఉపాధ్యాయురాలు కావాలన్నా కళ నెరవేరింది
- తల్లిదండ్రులు, భర్త ప్రోత్సాహంతోనే ఉద్యోగం సాధించాం
- వెల్టూర్ యువతి గాయత్రి



వనపర్తి జిల్లా, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): ఉపాధ్యాయురాలు కావాలని కలలుగన్నది. లక్ష్యం నిర్దేశించుకుని కష్టపడి చదివి, అనుకున్నది సాధించి, మిగతా వారికి స్ఫూర్తిగా నిలిచింది. సెప్టెంబర్ 30న విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన గాజులపేట బాలరాజు కుమార్తె గాయత్రి టీచర్(ఎస్జిటీ) ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా గాయత్రీ మాట్లాడుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని లక్ష్యం ఉంటే ఏది అడ్డురాదని నిరుపేద కుటుంబానికి చెందిన గాయత్రి అన్నారు. మా తల్లిదండ్రులు బాలరాజు, మన్నెమ్మ మరియు భర్త రాజు ప్రోత్సాహం ఎంతో ఉందని, వారి సహకారంతో కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించానని, ఉద్యోగం రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని



హన్మకొండ, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 7వ రోజు హనుమకొండ శ్రీ వేయి స్థంబాల దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీ రుద్రేశ్వరా స్వామి వారికీ సతీసహమేతంగా అభిషేకం చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి దుర్గ మాత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసిన అనంతరం లోక కళ్యాణార్థం ఆలయ సన్నిధిలో గణపతి నవగ్రహ, రుద్ర మహా మంగళ్య చండి హెూమం నిర్వహించారు.

# జవహర్ నగర్ సిఐ గా సైదయ్య బాధ్యతల స్వీకరణ



జవహర్ నగర్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): నూతన సీఐగా సైదయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు కుషాయిగూడ ట్రాఫిక్ నుండి జవహర్ నగర్ సిఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తానని అసాంగిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని,ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ ని సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత



పరకాల నియోజకవర్గం, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికై ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన బీరం సునంద–సుధాకర్ రెడ్డికి శాలువతో సత్కరించి, పూల బోక అందించి శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, పంచగిరి జయమ్మ హరిప్రసాద్, ఏకు రాజు, తదితరులు పాల్గొన్నారు

# మైసమ్మ విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



దేవరకద్ర, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయాపల్లి, అజ్జకొల్లు,రామన్ పాడు గ్రామ శివారులో వెలసిన ఎర్రగట్టు మైసమ్మ ఆలయం వద్ద మైసమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ ఆలయ కంపౌండ్ గోడ నిర్మాణం కోసం ఎమ్మెల్యే నిధుల నుండి తక్షణమే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేగువేరా సమ సమాజ ఆశయ సాధనకు పోరాడుదాం: సిపిఐ




వనపర్తి నియోజకవర్గ, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): ప్రపంచ విప్లవయోధుడుచేగువేరా కలగన్న ధనిక పేదలేని లేని సమ సమాజ ఆశయ సాధన కోసం పోరాడాలని సిపిఐ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. చేగువేరా 57వ వర్ధంతిని బుధవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాని కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు యత్తం మహేష్ మాట్లాడారు. అర్జెంటీనాలో పుట్టి డాక్టర్ విద్య చదివి సమాజానికి వైద్యం చేయాలని భావించిన మహాయోధుడు చేగువేరా అన్నారు. క్యూబా పోరాటంలో స్వాతంత్రం సాధించారన్నారు. క్యూబాప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తూ భారత దేశంలో పర్యటించారన్నారు. ఆయన గెరిల్లా పోరాటాలు ప్రపంచ ప్రసిద్ధి చందాయన్నారు. అర్జెంటీనాలో పుట్టిన చేగువేరా ఆయన సమన్నత ఆశయాల కోసం జరిపిన పోరాటంలో ప్రపంచ విప్లవ యోధుడుగా మారారన్నారు. సిపిఐ జిల్లా నాయకులు పి కళావతమ్మ, రమేష్, గోపాలకృష్ణ, పృథ్వీనాదం, విష్ణు, చందు, జయమ్మ, శిరీష, లక్ష్మీనారాయణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

## వెల్టూర్ కాంగ్రెస్ నాయకులు వడ్డే శేఖర్



వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, వెలటూర్ గ్రామంలో, మంగళవారం రోజు క్రికెట్ టోర్నమెంట్ లో ఆడుతున్న క్రీడాకారులకు వెలటూర్ కాంగ్రెస్ నాయకులు గ్రామ వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే శేఖర్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డే శేఖర్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ప్రతిభవంతులైన క్రీడాకారులకు చేయూతనివ్వకపోవడంతో వారు వెనుకబడి పోతున్నారని అన్నారు. అందుకని క్రీడాకారులను అన్ని విధాల ఆదుకుంటే అత్యున్నత స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. క్రీడాకారులకు తన వంతు సహాయంగా, యాబ్బై షర్ట్స్ తన సొంత ఖర్చులతో ఇస్తున్నట్లు, క్రీడాకారులకు ఎప్పుడు తన సహకారం ఉంటుందని వడ్డె శేఖర్ తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో కలిసిమెలిసి మెలగాలని, క్రీడాకారులకు సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే శేఖర్ కోరారు. ఈ సందర్భంగా క్రీడాకారులు వడ్డే శేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యాక్రమంలో దిండు ఉదయ సాగర్, రాజశేఖర్, శ్రీరాము, నరేష్, పవన్, ప్రేమ్, బాబు, గణేష్, ఎండి సాదిక్, మహమూద్, ధర్మేందర్, వెంకటేష్, రాజు, రమేష్, యాదయ్య, అన్నేల నరేష్,ఢిల్లీ, బుజ్జి, నాని,రమేష్ గౌడ్, హేమంత్, శివ బేకరీ, రాహుల్, వినోద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయానికి 25 తులాల వెండి అందజేత

## దాతలు రంగపురం యశోదమ్మ, చిన్నారెడ్డి



వనపర్తి నియోజకవర్గం, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, వెలటూరు ఆంజనేయస్వామి దేవాలయానికి 25 తులాల వెండి ఆభరణాలను రంగపురం యశోదమ్మ, చిన్నారెడ్డి దేవాలయ పూజారి శ్రీనివాసులు కి అందించారు. మంగళవారం వెలటూరు గ్రామానికి చెందిన, టిడిపి సీనియర్ నాయకులు అర్. పెద్ద శ్రీనివాసరెడ్డి, తల్లిదండ్రులు అర్.యశోదమ్మ, అర్.చిన్నారెడ్డి, ఆంజనేయస్వామి దేవాలయానికి తమ వంతుగా 25 తులాల వెండిని విరాళంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా రంగపురం యశోదమ్మ, రంగపురం చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుభిక్షంగా, పాడిపంటలతో, ఆర్థిక ఇబ్బందులు లేకుండా, సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, ప్రతి ఒక్కరిని నిండు నూరేళ్లు చల్లగా చూడాలని, ఆంజనేయ స్వామిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆర్.యశోదమ్మ, అర్.చిన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ (ప్రస్తుత) సర్పంచ్ ఆర్. శ్రీనివాస్ రెడ్డి, దేవస్థానం కమిటీ మెంబర్ జి.బాల్ రెడ్డి స్వామి, పూజారి శ్రీనివాసులు, సుంకరి యాదయ్య, జి.రఘువరన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు





మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): బుధవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు జరిగాయి. జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని విభాగాల నుండి బతుకమ్మ ప్రతిమలు తీసుకువచ్చి బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పడుతూ కోలాటం వేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని వాటిని అందరూ తప్పకుండా ఆచరించా లని, ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ జరుపుకో వాలని కలెక్టర్ కోరారు. ఉత్తమ బతుకమ్మ ప్రతిమలకు, బహుమతులు ప్రధానం చేశారు, మొదటి బహుమతి డిఆర్డిఓ, రెండవ బహుమతి వైద్య ఆరోగ్య శాఖ, మూడవ బహుమతి మెప్మా, నాలుగో బహుమతి స్త్రీ సంక్షేమ శాఖ, ఐదో బహుమతి తెలంగాణ సంస్కృతిక సారథి, సమాచార శాఖ, రెవెన్యూశాఖలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల జిల్లా అధికారులు, సిబ్బంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ బస్ స్టాండ్లో షీ టిమ్ ఆధ్వర్యంలో అవగాహనా




వరంగల్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో ప్రజలు అందరు కూడా భాగస్వామ్యం కావాలని మరియు తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి. భాస్కర్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ బస్ స్టాండ్ లో దాదాపు 100 మంది ప్రయాణికులుకు సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రయాణికులుకు ఈవ్ టీజింగ్ గురించి,బస్సు లో ప్రయాణిచ్చేటప్పుడు ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని మరియు T -సేఫ్ అప్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై, T -సేఫ్ అప్ పై అవగాహన కలిగి ఉండాలని, అన్నారు మరియు సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి పిర్యాదు చేయాలి.

# జిల్లా నుండి ఎల్బీ స్టేడియంకి హాజరైన 178 మంది అభ్యర్థులు





ములుగు జిల్లా, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): 2024 డీఎస్సీ నియామక ప్రక్రియలో భాగంగా ములుగు జిల్లా నుండి 178 మంది అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకోవడానికి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంకి హాజరు కావడం జరిగింది. వీరిని ఎల్బీ స్టేడియంలో జరిగే నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరు కావడానికి ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర %ూ% ఆధ్వర్యంలో 4 బస్సులు ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట మరియు ములుగు నుండి ఏర్పాటు చేసి, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నలుగురు లైజనింగ్ ఆఫీసర్లు, 8 మంది సహాయలైనింగ్ ఆఫీసర్లు, ప్రతి బస్సుకి మెడికల్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం మరియు రాత్రి భోజన వసతి ఏర్పాటు చేసి హైదరాబాద్ పంపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్ మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ గార్లు ప్రత్యక్షంగా పర్యవేక్షించడం జరిగింది.

# బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ములుగు జిల్లా, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కేంద్రంలోని తోపుకుంట చెరువు వద్ద గురువారం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ వేడుకలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించుకోనే మహిళల పండుగని వచ్చే మహిళలకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా ఆటపాటలతో నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఎం పి ఓ రహీం, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న డా :బండా ప్రకాష్ ముదిరాజ్



హన్మకొండ జిల్లా, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): మచిలీబజార్ ప్రాంతంలో శ్రీ దుర్గమాత నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. అనంతరం వడ్డేపల్లి జవహర్ నగర్ ప్రాంతానికి చెందిన ముదిరాజ్ బంధువులు హనుమకొండ క్యాంపు కార్యాలయంలో కలసి వారి యొక్క కాలనీలో స్మశానవాటిక సమస్యను తెలియచేయగా సంభంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగినది. వరంగల్ ఈస్ట్ మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ సోదరుడు ఇటీవల స్వర్గస్థుడైనందున వారి కుటుంభ సభ్యులను పరామర్శించిడం జరిగినది. వరంగల్ చిరు వ్యాపారస్థుల సంఘం అధ్యక్షుడు గజ్జెల లింగయ్య అనారోగ్యానికి గురికాగా వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగినది.

# ఏళ్ల తరబడి పెండింగ్లో డీఎస్సీ పోస్టులను భర్తీ

- త్వరలో ఇందిరమ్మ ఇండ్లు
- బిఆర్ఎస్ బిజెపి పార్టీలు దుష్ప్రచారం
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



దేవరకద్ర, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): యువత ఆకాంక్షలు నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏళ్ల తరబడి పెండింగ్లో డీఎస్సీ పోస్టులను భర్తీ చేస్తూ ముఖ్యమంత్రి నేడు 11,062 మందికి నియామక పత్రాలు అందించనున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి,మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, బిఆర్ఎస్,బిజెపి చేస్తున్న దుష్ప్రచారన్ని కార్యకర్తలు తిప్పి కొట్టాలని అన్నారు. సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని సూచించారు. ఓర్వలేని కేటీఆర్ కళ్ళు లేని కబోదిలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అందులో ఆరోగ్య శ్రీ,200 యూనిట్ల విద్యుత్,500 లకే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు లక్షల రుణమాఫీ ఇప్పటికే అమలు చేశామని అన్నారు. కష్టపడ్డ వారికి పదవులు దక్కుతాయ్ అనడానికి గ్రంథాలయ చైర్మన్ ఎంపిక నే నిదర్శనమనిపేర్కొన్నారు. అనంతరం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జియంఆర్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధిపై సీఎంకు వినతి పత్రం



దేవరకద్ర, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ సంబంధించి ఇప్పటికే భూసేకరణ పూర్తి చేశామని, దానికి సంబంధించిన వివరాలు ఇప్పటికే కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అందజేసామని తెలిపారు.మొదటి విడతలోనే దేవరకద్ర నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేయాలని, దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రాన్ని మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ గా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి, వీటిని తక్షణమే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.

# మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**వంద శాతం పన్నులు వసూలు చేయాలి**
**ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి**
**ఏబిసి, సెంటర్ కార్యకలాపాలు నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి జిల్లాలోని పురపాలక సంఘాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపల్ పరిధిలలో జరుగుతున్న, అంతర్గత అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, డివైడర్స్, మున్సిపల్ కార్యాలయ భవనాలు, తదితర పనులు వెంటనే పూర్తి చేయాలని, ఏబిసి సెంటర్ పరిధిలలో క్లినిక్లను నిర్వహించాలని, ఎల్ ఆర్ ఎస్, ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులను మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, ప్రత్యేక బృందాలు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. ఇంటి పన్ను, ట్రెండ్ లైసెన్స్ , వాణిజ్యపు పన్ను, తదితర మార్గాల ద్వారా వచ్చే పన్నులను వంద శాతం వసూలు చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల సిబ్బందికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి, వెంకటస్వామి, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిఈ ఉపేందర్, డిటిపిసి సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఆటో బోల్తా

**పలువురికి స్వల్ప గాయాలు, ఇద్దరికి తీవ్ర గాయాలు**



పెబ్బేరు, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ సమీపంలో ట్రాలీ ఆటో అదుపు తప్పి బుదవారం సాయంత్రం బోల్తా పడిన సంఘటనలో 15 మంది ఆటోలో వస్తుండగా ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా చెనుగొనిపల్లి గ్రామానికి చెందిన 15మంది, వనపర్తి జిల్లా కిల్లాగాన్పూర్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో పెళ్లి సంబందానికి వెళ్లి ఖాయం చేసుకొని వస్తుండగా తిరుగు ప్రయాణంలో ఇంటికి వస్తున్న క్రమంలో ఆటో రంగాపురం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తా పడిందన్నారు. ఆటోలో 15 మంది ఉన్నారని వారిలో ఇద్దరికి యువర్ గాయాలు బాగా మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. అదే రహదారిపై వివిధ వాహనాలలో బాటసారుల సాయంతో గాయపడ్డవారిని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి నేషనల్ హైవే అంబులెన్స్ లో తరలించేలా సహాయ సహకారాలు తీసుకున్నారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు,ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

# అక్టోబర్ 14న నిర్వహించనున్న టార్చ్ ర్యాలీ కార్యక్రమం

**జిల్లా క్రీడాల అధికారి జైపాల్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ జిల్లాలో క్రీడలకు పెద్దపీట వేయాలని ఆలోచనతో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో నిర్వహిస్తున్న టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని ములుగు జిల్లాలో అక్టోబర్ 14న 8 గంటలకు హనుమాన్ టెంపుల్ నుండి అంబేద్కర్ స్టాచ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాల అధికారి జైపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీలో భాగంగా మన జిల్లాకు వస్తున్న బృందంలో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు ఉన్నారని, వారికి స్వాగతం పలుకుతూ జయశంకర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న సీఎం కప్ – 2024 క్రీడాకారులకు కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని తెలిపినారు. ఈ టార్చ్ ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగం, ఉపాధ్యాయ సంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పోలీసు శాఖ సిబ్బంది, యువజన నాయకులు, పత్రికా ప్రతినిధులు, ఉత్సాహ వంతులైన అందరూ కూడా పాల్గొని ర్యాలీని విజయవంతం చేయగలరని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కోరినారు.

# వరి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



కన్నయిగూడెం, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): బుధవారం కన్నయిగూడెం మండలంలోని బుట్టాయి గూడెంలోని వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ లతో కలిసి పరిశీలించారు. ప్రస్థుత పరిస్థితులలో వరి పంట ఈనే దశ నుండి గింజ పాలు పోసుకునే దశలో వుంది, ఈ దశలో కంకి నల్లి ఆశించి గింజ నల్లబడి తాలు అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది కాబట్టి రైతులు దీని నివారణకు స్పైరోమేసిఫైన్ (ఒబెరన్) 200 మిల్లి లీటర్లు, ప్రోపికోనోజోల్ 200 మిల్లీ లీటర్లు ఈ రెండు కలిపి పిచికారి చేస్తే సమర్థవంతంగా పైరును కాపాడుకోవచ్చు అని తెలిపినారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కల్యాణి రైతులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ సమీక్ష



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐ.డి.ఓ.సి కార్యాలయంలో దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు కాళేశ్వర క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు చేసిన సలహాలు, సూచనలు మేరకు దేవస్థానం అభివృద్ధికి సంబంధించి కార్యాచరణ నివేదికలను త్వరితగతిన సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరి నదిలో భక్తులు వ్యర్థాలు వేయకుండా చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే, క్షేత్రంలో వాహనదారుల నుండి టోల్ వసూలు వసూలు ద్వారా వచ్చే ఆదాయంతో ఘాట్ వద్ద పారిశుధ్య పనులు, స్నాన ఘట్టాలు, అస్థికలు నిమజ్జనం ఘాట్ వద్ద విడిచిన బట్టలు, వ్యర్థాలు ట్రాక్టర్ ద్వారా తరలించేందుకు, పారిశుధ్య కార్మికులు నియామకాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పిండప్రదానాలు భద్రపరచేందుకు ప్రత్యేకంగా లాకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 100 గదుల సత్రం, అన్నదాన సత్రం, యాత్రికుల సౌకర్య కేంద్రం త్వరిత గతిన పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి వద్దన భక్తులు బట్టలు మార్చుకునేందుకు శాశ్వత ప్రాతిపదికన గదులు ఏర్పాటుతో పాటు షవర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సులబ్ కాంప్లెక్స్ నుండి మురుగునీరు గోదావరిలో కలువకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయ పరిసరాల్లో శివనామం మార్మోగల్ మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గోదావరి వద్ద భక్తులు పరిశుభ్రత పాటించే విధముగా అవగాహన కొరకు హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయ ప్రాసిస్త్యాన్ని కాపాడేందుకు భక్తులు దేవాలయ పరిసరాల్లో మద్యం, మాంసాహారం నిషేధమనే తెలియ చేయు హోర్డింగ్స్ ఏర్పాటుతో మహిళలను, పురుషులను పరిశీలించాలని సూచించారు. లైటింగ్, త్రాగునీటి సరఫరాకు ప్రతిపాదనలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులు గుర్తించడానికి అనువుగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. శాశ్వత మరుగుదొడ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని అన్నారు. రానున్న జనవరి మాసం వరకు 100 గదుల సత్రం పూర్తి చేయాలని పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సైడ్ డ్రైన్లు, మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ ఆమోదం ద్వారా ఫర్నీచర్ కోనుగోలు చేయకున్నట్లు తెలిపారు. సోలార్ విద్యుత్, ఆర్ ఓ ప్లాంటు, బయో మరుగుదొడ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని అన్నారు. కాళేశ్వరం వచ్చే భక్తులు ఎక్కడి నుండైనా రూములు బుక్ చేసుకునేందుకు ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తేవాలని దేవస్థానం ఈ ఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, సిపిఓ బాబూరావు, పంచాయతి రాజ్ ఈ ఈ దిలీప్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, దేవస్థానం ఈ ఓ మారుతి, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

జగిత్యాల: కుల గణన తర్వాతేనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.. జగిత్యాల మండల హబ్సి పూర్,సంఘం పల్లి గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి ప్రారంభించారు.ఈ సంధర్భంగాహబ్సిపూర్ గ్రామ పంచాయతీ స్థల దాత సుధాకర్ రెడ్డి ని ఎమ్మెల్యే సత్కరించారు. ఆనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామంలో గ్రామ పంచాయతీ ద్వారానే ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతాయిని ఎమ్మెల్యే అన్నారు.ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటూప్రభుత్వం చేపట్టి ప్రజా అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు భాధ్యతతో పని చేయాలన్నారు.బీసీ కుల గణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయిని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ పాలన సర్పంచ్ పాలన ను మారిపించేలా ఉండాలన్నారు. పల్లెల్లో పారిశుద్యానికి పెద్ద పీట వేయాలని, దసరా బతుకమ్మ పండుగ ఏర్పాట్లు ఎలాంటి లోటు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. నూతన రేషన్ కార్డులు జారీ,సన్న బియ్యం పంపిణీ,రుణ మాఫీ అన్ని అమలు చేస్తామన్నారు. ఆనంతరం జగిత్యాల అర్బన్ మండల అంబారీపేట్ గ్రామ ఫారెస్ట్ లో నగర్ వన్ యోజన కార్యక్రమంలో భాగంగా 2 కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరిశీలించారు... అంబారిపేట్ గ్రామానికి టిటిడి భజన మందిరానికి నిదులు మంజూరు కాగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో నగర్ వన్ కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆహ్లాదం కోసం అర్బన్ పార్క్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. పట్టణానికి 2 కిమి దూరంలో ఉన్న అంబారీ పెట్ దగ్గర అర్బన్ పార్క్ ను ఎంపిక చేయటం జరిగిందని, ఫారెస్ట్ లో చెరువు ను ఏర్పాటు చేసి, వేసవిలో సైతం జలకళ ఉండేలా సోలార్ బోర్ పంప్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.చెరువులో లోటస్ పార్క్ ఏర్పాటు చూస్తామన్నారు. కూర్చోడానికి గజిబో కుర్చీలు,బెంచి లు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.వాచ్ టవర్ ఏర్పాటు చేయటం జరిగిందని, జగిత్యాల పట్టణం చుట్టూ గ్రామాలు కూడా కనిపిస్తాయి వాచ్ టవర్ ద్వారా కనువిందు చేస్తాయిన్నారు.ప్రజలు కుటుంబంతో సహా వచ్చే విధంగా అర్బన్ పార్క్ ఉందన్నారు పిల్లలు ఆడుకోవడానికి అవసరమైన సామగ్రి నీ అధికారులు ఏర్పాటు చేయాలని సూచించారు. జగిత్యాల పట్టణంలో 1 లక్ష పైగా జనాభా నివసిస్తున్నారని, ప్రజలు ఆహ్లాద వాతావరణం కోసం చూస్తున్నారన్నారు.ప్రజలు కాంక్రీట్ జంగిల్ నుండి జంగల్ కు వచ్చే విధంగా ఆలోచన చేస్తున్నారని,అర్బన్ ఫారెస్ట్ లో బయో టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు.ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలల పిల్లలు కూడా ఇక్కడి వచ్చి పిక్నిక్ స్పాట్ గా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్వో రవి ప్రసాద్,ఎంపీడీవో రమాదేవి,ఎంపీవో వాసవి,ఎఫ్ఆర్వో పద్మ రావు,డీఆర్వో అరుణ్,నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,గొడిసెల గంగాధర్,బోనగిరి నారాయణ,కరుణాకర్,తక్కురి మల్లేష్, శంకరయ్య, గంగారెడ్డి, బక్కన్న,ఆది మల్లేష్, వెంకన్న, తిరుపతి, లక్ష్మణ్, రమేష్ ,వెంకటేష్ ప్యాక్స్ ఛైర్మెన్ లు సందీప్ రావు,మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు రాజేశ్వర రెడ్డి,మల్లమ్మ మల్లయ్య,మాజీ ఉప సర్పంచ్ రమేష్, అంజన్న,ఎంఆర్వో శ్రీనివాస్,డీఈ మిలింద్,ఎంపిడిఓ రమాదేవి,ఎంపీవో రవి బాబు, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ దామోదర్ రావు, సురేందర్ రావు,కౌన్సిలర్ నారాయణ రెడ్డినాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి,గడ్డం నారాయణ రెడ్డి,మోహన్ రెడ్డి,మహేశ్వర్ రావు, ,అంజన్న,భూమన్న,దామోదర్ రెడ్డి,చెరుకు జాన్, గొడిసెల గంగాధర్,రాజేశ్వర్ రెడ్డి,పరశురాం గౌడ్, చిర్ర నరేష్,రౌతు గంగాధర్,గాదెశ్రీనివాస్,మహేష్,సునీల్,శ్రీరామ్ భిక్షపతి,వంశి, మోహన్,తిరుపతి,సత్యనారాయణ రావు,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు,మాజీ ఉప సర్పంచ్ లు,ప్రజా ప్రతినిదులు, నాయకులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

న్యూఢిల్లీ: కేంద్రం నుంచి నిధులు రప్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులను కలుస్తూ తెలంగాణలో తాము చేస్తున్న పనులను వివరించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రం నుంచి ఆర్థిక సాయం తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. పనిలో పనిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో దాదాపు అరగంట పాటు భేటీ అయిన సీఎం, వివిధ అంశాలపై చర్చించారు.రెండురోజుల కిందట ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ పెద్దలు కలుస్తున్నారు. రీసెంట్‌గా తెలంగాణలో వచ్చిన వరదల వల్ల మూడు జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయి.

ఆయా జిల్లాల్లో మౌలిక వసతుల పునరుద్ధరణకు సంబంధించి పనులకు రూ. 11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు వివరించారు.వరదల కారణంగా 37 మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షకు పైగా పశువులు మృతి చెందాయి. 4.15 లక్షల ఎకరాల్లో పంటతోపాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్న విషయాన్ని వివరించారు. సెప్టెంబర్ 11 నుంచి 13 వరకు కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. గత నెల 30న కేంద్రానికి నివేదిక సమర్పించిన విషయం తెల్సిందే.తెలంగాణలో వామపక్ష తీవ్రవాద ప్రభావం నేపథ్యంలో ఐపీఎస్‌ల కేటాయింపు పెంచాలని కోరారు ముఖ్యమంత్రి. తీవ్రవాద ప్రభావిత జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను తిరిగి ఆ జాబితాలో చేర్చాలని కోరారు. దీనిపై అమిత్ షా సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది.దీనికితోడు పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలను హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. షెడ్యూల్–9లోని ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్–10లో సంస్థల వివాదం సామరస్య పూర్వక పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా పేర్కొనని ఆస్తులు, సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటున్నందున, వాటిలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని పేర్కొన్నారు.

# హైదరాబాద్ లో పొలిటికల్ ఫైట్

హైదరాబాద్: హైదరాబాద్ లో పొలిటికల్ ఫైట్ చెలరేగింది. తనకు పట్టున్న ప్రాంతాల్లో పర్యటించేందుకు కాంగ్రెస్ నేత సిద్ధమయ్యారు. అయితే తన ఇలాఖాలో కాంగ్రెస్ నేత ఎంట్రీని మజ్లిస్ ఎమ్మెల్యే అడ్డుకోవడంతో.. రాజకీయ రచ్చ మొదలైంది. హైదరాబాద్ బస్తీలో ఊహించని రచ్చ జరిగింది. అధికార పార్టీ నేత ఫిరోజ్ ఖాన్ మజ్లిస్ ఇలాఖాలో పర్యటించడంతో.. లోకల్ ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఫైర్ అయ్యారు. తన అనుచరులతో ఫిరోజ్ ఖాన్‌పై దాడి చేసేందుకు ప్రయత్నించారు. అటు కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఎమ్మెల్యే, ఆయన అనుచరులను ప్రతిఘటించడంతో పాతబస్తీలో స్ట్రీట్ ఫైట్ చోటు చేసుకుంది.

కాంగ్రెస్, ఎంఐఎం మధ్య బలప్రదర్శనకు తెరలేచింది.

నాంపల్లిలోని బ్యాంకు కాలనీలోని సిసిరోడ్డు పనులు పరిశీలించేందుకు కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ రావడం గొడవకు కారణమైంది. ఫిరోజ్ ఖాన్ వచ్చారనే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్.. తన అనుచరులతో అక్కడికి చేరుకున్నారు. ఫిరోజ్ ఖాన్‌తో పాటు అతని అనుచరులతో వాగ్వాదానికి దిగారు. ఇరువురు నేతల అనుచరులు పరస్పరం దాడి చేసుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. రెండు వర్గాలను చెదరగొట్టి అక్కడి నుంచి పంపించేశారు కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ కొందరు రౌడీషీటర్లు, క్రిమినల్స్‌ను వెంటపెట్టుకుని ప్రజలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్. ఆయన నాంపల్లిలో పర్యటిస్తే అభ్యంతరం లేదని.. అయితే ఈ రకంగా ప్రజలను భయాందోళనకు గురి చేయాలనుకుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మాజిద్ హుస్సేన్, ఎంఐఎం ఎమ్మెల్యే .అయితే ఇటు కాంగ్రెస్, అటు ఎంఐఎం బలప్రదర్శనకు దిగడమే ఈ మొత్తం గొడవకు కారణమనే టాక్ వినిపిస్తోంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో..

నాంపల్లిలో తనకున్న పట్టును మరింత పెంచుకోవాలని ఫిరోజ్ ఖాన్ భావిస్తుంటే.. ఆయనను అడ్డుకోవాలని ఎంఐఎం కూడా అదే స్థాయిలో ప్రయత్నాలు చేస్తోంది. దీంతో నాంపల్లి నియోజకవర్గంలో పొలిటికల్ ఫైట్‌కు తెరలేచిందనే చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే.. ఈ పంచాయితీకి ఇంతటితో ఫుల్ స్టాప్ పడుతుందా లేక రాబోయే రోజుల్లో ఇటు ఫిరోజ్ ఖాన్, అటు మజ్లిస్ నేతల మధ్య పొలిటికల్ ఫైట్ ఇదే రకంగా కొనసాగుతుందా అన్న అంశం ఆసక్తిగా మారింది.

# భారీగా పెరిగిన సిమెంట్ ధరలు

ముంబై: దేశంలో నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసింది. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి రుతుపవనాలు తిరోగమించాయి. దీంతో, సిమెంట్‌కు డిమాండ్ పెరిగి, సిమెంట్ ధరలు కూడా పెరిగాయి.ఈ ఏడాది, నైరుతి రుతపవనాల వల్ల దేశవ్యాప్తంగా మంచి వర్షాలు కురిశాయి. చాలా ప్రాంతాలను వరదలు చుట్టుముట్టాయి. ఆ ప్రత్యక్ష ప్రభావం నిర్మాణ కార్యకలాపాలపై పడింది. సాధారణంగానే వర్షాకాలంలో నిర్మాణ పనులు నిదానంగా సాగుతాయి. ఈ ఏడాది నైరుతి సీజన్‌లో వర్షాలు ఎక్కువగా కురవడం వల్ల మరింత స్లో అయ్యాయి. ఇప్పుడు, మాన్‌సూన్ సీజన్ ముగియడంతో దేశంలో నిర్మాణ పనులు మళ్లీ ఊపందుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా నివాస గృహాలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, అపార్ట్‌మెంట్లు, రహదారులు, కర్మాగారాలు, ప్రభుత్వ ప్రాజెక్టులు వంటివి చురుగ్గా ప్రారంభమయ్యాయి. ఫలితంగా సిమెంట్‌కు డిమాండ్ బాగా పెరిగింది.డిమాండ్ పెరిగే సరికి, సిమెంట్ కంపెనీలు రేట్లను కూడా పెంచాయి. ఈసారి, 50 కిలోల సిమెంట్ బస్తా ధర రూ. 10 నుంచి రూ. 30 వరకు పెరిగింది. పెరిగిన రేట్లు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. దీంతో, వ్యక్తిగత నివాసాల నిర్మాణం నుంచి భారీ ప్రాజెక్టుల వరకు నిర్మాణ వ్యయం పెరుగుతోంది. ఏ నిర్మాణంలోనైనా సిమెంట్‌ది కీలక పాత్ర. సిమెంటు ధర పెరగడంతో నిర్మాణ వ్యయం పెరిగే పరిస్థితి ప్రతి ఏటా కనిపిస్తోంది.వాస్తవానికి, వేసవి కాలంలో నిర్మాణ కార్యక్రమాలు పీక్ స్టేజ్‌లో జరుగుతుంటాయి.

# క్రీడలపై ఆసక్తి నైపుణ్యం పెంచేలా ప్రణాళికలు..

## ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల: సీఎం కప్ టార్చ్ రాలీ ప్రారంభోత్సవంలో హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎస్పీ అఖిల్ మహాజన్..

యువతకు క్రీడలపై ఆసక్తి నైపుణ్యం పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. యువతను ప్రేరేపించి, క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి టార్చ్ రిలే రాలీని రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 3వ తేదీన హైదరాబాద్ లోని ఎల్ బి. స్టేడియంలో ప్రారంభించగా, జిల్లా కేంద్రానికి మంగళవారం చేరుకోగా, సిరిసిల్లలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి జెండా ఊపి సీఎం కప్ టార్చ్ రాలీని ప్రారంభించారు. గాంధీ చౌక్ దాకా కొనసాగించారు.

అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. యువత జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించి, పతకాలు సాధించేలా శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఒలింపిక్స్ లో స్వర్ణం ఇతర పతకాలు సాధించేలా శిక్షణ ఇప్పించేందుకు హైదరాబాద్ గచ్చిబౌలిలో అంతర్జాతీయ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నదని తెలిపారు. యూనివర్సిటీ ఏర్పాటు చేసి, దానికి శివసేన రెడ్డిని నియమించారని పేర్కొన్నారు. యువతకు క్రీడల పై ఆసక్తి, నైపుణ్యం పెంచేలా ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఉత్తమ ప్రతిభ చూపే క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ –1 స్థాయి ఉద్యోగాలు ఇస్తున్నదని తెలిపారు.



క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. యువత పెడదారి పట్టకుండా గంజాయి రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపు ఇచ్చారు.

### స్టేడియం పూర్తి చేస్తాం

వేములవాడ లో స్టేడియం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తాను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత ముందుగా మండల కేంద్రాల్లో ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు నిధులు ఇచ్చానని గుర్తు చేశారు. రెండో దశలో గ్రామాల్లో, మూడో దశలో అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎ. రాందాస్, యువతి యువకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన

## –ప్రయాణికుల సమస్యలపై స్పందించిన మంథని బస్సు డిపో డీఎం శ్రావణ్ కుమార్

మంథని: మంథని బస్సు డిపోలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి మంథని నియోజకవర్గం వ్యాప్తంగా ప్రయాణికులు, ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఇట్టి కార్యక్రమంలో 11 మంది ప్రయాణికులు తమ సమస్యలను, సూచనలను, సలహాలను తెలియజేశారు. ప్రజలు ఫోన్ ద్వారా అడిగిన ప్రశ్నలకు, సమస్యలపై మంథని బస్ డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ స్పందించి జవాబులు అందజేశారు. ముఖ్యంగా ఇద్దరు ప్రయాణికులు జమ్మికుంట మరియు బోర్ల గూడెం రూట్లలో పాత సర్వీసులను పునరుద్ధరించమని డిఎం ను అడుగగా కొత్త బస్సులు వచ్చిన పిదప పై అధికారుల సూచనలు మేరకు కొత్త సర్వీసులు ఆపరేటర్ చేస్తామని చెప్పారు. రాత్రి 9 గంటల తర్వాత కరీంనగర్ నుండి మంథనికి బస్సులు ఉండే విధంగా చూడమని కోరగా ఇప్పుడు ఉన్న సర్వీసుల సమయం చూసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని చెప్పారు. అదేవిధంగా సెంటినరీ కాలనీ లో మూడు స్టాప్ ల వద్ద సూపర్ లగ్జరీ సర్వీసును ఆపమని



ఒక ప్రయాణికుడు కోరగా ఎక్స్ప్రెస్ ,పల్లె వెలుగు బస్సులు మూడు చోట్ల ఆగుతున్నవని, సూపర్ లగ్జరీ కూడా రెండు చోట్ల ఆగు విధంగా సిబ్బందికి సూచనలు ఇస్తామని చెపారు. మంథని తాడిచర్ల రూట్ లో ఇప్పుడు నడిచే రెండు బస్సులు కాకుండా ఇంకా రెండు సర్వీసులు కోరగా కొత్త బస్సులు వచ్చాక ఇంకొక సర్వీస్ ఆపరేట్ చేసే విధంగా చూస్తామని చెప్పారు.

# జైళ్లలో నేటికి కొనసాగుతున్న కులవివక్ష

న్యూ డిల్లీ: మనుషుల్ని రంగు, రూపు, కులం, మతం ఆధారంగా విభజించి చూసే వివక్షాపూరిత విధానాలు సమాజంలో ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతిబా పూలే వంటి మహనీయులు కుల, మత వివక్ష నిర్మూలన కోసం ఇతోధికంగా పాటుపడ్డారు. సమాజ ప్రగతికి ఈ వివక్షాపూరిత విధానాలు భంగకరమంటూ ఎలుగెత్తి చాటారు. కానీ, వారి శిష్యులమని చెప్పుకుంటూ, ఆ మహానుభావుల జయంతులు, వర్ధంతులకు సభలు సమావేశాలను ఘనంగా నిర్వహించి చేతులు దులుపుకునే వారే నేటి సమాజంలో ఎక్కువయ్యారు తప్ప వారి ఆశయాలను ఆచరణలో పెట్టేవారిని వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. కులం, మతం, జాతి, లింగం లేదా పుట్టిన ప్రదేశం వంటి వాటి ఆధారంగా వివక్ష చూపడం నేరమంటూ రాజ్యాంగంలోనూ మనం పొందుపరచుకున్నా, ఆచరణలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదనడానికి సాక్ష్యాలు కావలసినన్ని.స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు దాటినా ఇప్పటికీ కులవివక్ష నిక్షేపంలా వర్ధిల్లుతోందనడానికి ప్రభుత్వ ఏలుబడిలో నడిచే జైళ్లను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. తప్పు చేసినవారిని నిర్బంధించి, వాళ్లలో సత్ప్రవర్తన కలిగించేందుకు ఉద్దేశించిన జైళ్లే కులవివక్షకు కొమ్ము కాస్తున్నాయన్న నగ్నసత్యం తాజాగా సర్వోన్నత న్యాయస్థానం విచారణలో వెల్లడి కావడం విస్తుగొలుపుతోంది. మహారాష్ట్రకు చెందిన సుకన్య శాంత అనే ఓ పాత్రికేయురాలు జైళ్లలో ఇప్పటికీ కులవివక్ష నిరాఘాటంగా కొనసాగుతోందంటూ దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా తీగ లాగితే డొంక కదిలినట్లు లోపభూయిష్టమైన జైలు మాన్యువళ్లు, అధికారుల కుల దురహంకారం వంటి అరాచకాలన్నీ వెలుగులోకి వచ్చాయి. జైళ్లలో ఊడ్చడం, మురుగు ట్యాంకులు శుభ్రం చేయడం వంటి పనులను ఇప్పటికీ కులం ఆధారంగానే అప్పగిస్తున్నట్లు వెల్లడైంది. వంట చేయడం వంటి పనులను అగ్రవర్ణాలకు కేటాయిస్తున్నారు. అంతేకాదు, ఖైదీలకు గదులు కేటాయించే విషయంలోనూ కులమే అర్హతగా మారడం విచారించదగిన విషయం. కులం ఆధారంగా పని విభజన చేయడం సమానత్వానికి వ్యతిరేకమంటూ చీవాట్లు పెట్టిన సుప్రీం కోర్టు, దీనిపై వివరణ ఇవ్వాలంటూ 11 రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేస్తూ, పని విషయంలో అందరికీ సమాన హక్కు కల్పించాల్సిందేనంటూ తేల్చి చెప్పింది. సమాజంలోని అన్ని రంగాలలోనూ కులమత వివక్షను నిర్మూలించి ఏళ్లు గడుస్తున్నా, జైలు మాన్యువల్స్‌లోనే ఇలాంటి వివక్షాపూరిత నిబంధనలు ఉన్నట్లు గుర్తించిన సర్వోన్నత న్యాయస్థానం.. వెంటనే మోడల్ ప్రిజన్ మాడ్యూల్ 2016, మోడల్ ప్రిజన్స్, కరెక్షనల్ సర్వీసెస్ చట్టం 2023ను మార్చాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. జైళ్లు అక్రమాలకు ఆలవాలంగా మారాయంటూ పౌరహక్కుల సంఘాలు, ప్రజాస్వామికవాదులు ఎంతో కాలంగా అరచి గీ పెడుతున్నారు. కులమత వివక్ష మాత్రమే కాకుండా ఖైదీలకు సౌకర్యాలు సమకూర్చడంలో డబ్బు ప్రధాన పాత్ర వహిస్తోందని అడపాదడపా వెలుగు చూస్తున్న సంఘటనలు తేటతెల్లం చేస్తూనే ఉన్నాయి.డబ్బు గల ఖైదీలకు బయట నుంచి భోజనం సమకూర్చడం, సెల్ ఫోన్లు అందించడం వంటివి జైళ్లలో నిర్నిరోధంగా సాగిపోతూ ఉంటాయి. ఉన్నతాధికారుల తనిఖీల్లో ఇలాంటి అక్రమాలు బయటపడి, సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకున్నా, మళ్లీ షరా మామూలే. జైలు నాలుగు గోడల మధ్య ఏం జరుగుతోందో సమాజానికి తెలిసే వీలు అంతగా లేని కారణంగా, కొందరు పోలీసు అధికారులు జైళ్లలో ఇష్టారాజ్యంగా చెలరేగిపోతూ ఉంటారు. ఖైదీల పట్ల నిరంకుశంగా ప్రవర్తిస్తూ వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తూంటారు. కానీ జైలు మాన్యువళ్లలోనే కుల వివక్షను ప్రోత్సహించే విధంగా నియమ నిబంధనలకు రూపకల్పన చేయడం సహించరాని విషయం. ఉదాహరణకు జైళ్లలో శుభ్రం చేసే పనులను మెహతర్ లేదా చండాల్ కులానికి చెందినవారే చేయాలని పశ్చిమ బెంగాల్ జైలు మాన్యువల్ చెబుతోంది.కాస్త అటూ ఇటూగా ఇలాంటి నిబంధనలే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఒడిశా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోనూ ఉండటం గమనార్హం. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఆయా రాష్ట్రాలు మూడు నెలలలోగా మాన్యువళ్లను అప్‌డేట్ చేసి, ఖైదీల ప్రాథమిక హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేయడం అత్యంత ఆవశ్యకం. పరివర్తన అనేది ఖైదీలకే కాదు, వారి పట్ల అమానుషంగా ప్రవర్తించే పోలీసు ఉన్నతాధికారులకూ వర్తిస్తుంది. ఖైదీల చేత వెట్టి చాకిరీ చేయిస్తూ, వీలైనప్పుడలా వారిని హింసిస్తూ పైశాచికానందం పొందే జైలు సిబ్బందిలోనూ పరివర్తన కలిగేలా మాన్యువళ్లు రూపుదిద్దుకుంటే, జైళ్లు మానవతాలోగిళ్లుగా మారతాయనడంలో సందేహం లేదు.

# అభివృద్ధి పనులకు భూ కేటాయింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

## –జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## –అభివృద్ధి పనులకు భూ కేటాయింపులపై అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

మంథని: మంథనిలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో మంథని అభివృద్ధి పనులకు భూ కేటాయింపులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.మంథనిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి పనులకు గుర్తించిన ప్రభుత్వ భూములను సంబంధిత శాఖలకు బదలాయించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మంథనిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి 3 ఎకరాలు, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, రోడ్లు భవనాల శాఖ కార్యాలయం భవనాల నిర్మాణాలకు 2 ఎకరాల 21 గుంటలు, కళాభారతి నిర్మాణానికి 8 గుంటలు, కమ్యూనిటీ హాల్ భవనం, ఆర్ డబీ అతిధి గృహం నిర్మాణానికి ఎకరం, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి




30 గుంటలు, అడవి సోమన్ పల్లిలో సమీకృత గురుకులాల నిర్మాణానికి 25 ఎకరాల ప్రభుత్వ భూమి గుర్తించి సంబంధిత శాఖలకు బదలాయించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంథని పట్టణంలో దేవాదాయ శాఖ పరిధిలో అనుకూలమైన భూములు ఉంటే వాటికి ప్రస్తుతం మార్కెట్ విలువను సదరు దేవాలయానికి చెల్లించి అభివృద్ధి పనులకు కేటాయించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తాసిల్దార్ డి.రాజయ్య, ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్ , తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానా తో ప్రజలకు మెరుగైన వైద్యం

## జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల: పల్లె దవాఖానా తో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామంలో 20 లక్షలతో పల్లె దవాఖాన నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు.

ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సైతం నాణ్యమైన వైద్యం అందాలి అన్నది తెలంగాణా సర్కార్ లక్ష్యం అన్నారు.. గ్రామాల్లో లేఅవుట్ ప్రకారంగా చట్ట ప్రకారంగా నిర్మాణాలు చేపట్టాలని, మాస్టర్ ప్లాన్ విషయంలో ఎలాంటి అపోహలు వద్దు,రైతులకు అండగా ఉంటాం అన్నారు.జగిత్యాలకి అతి దగ్గరగా ఉన్న,అభివృద్ధి చెందుతున్న గ్రామం తిప్పన్న పెట్ అన్నారు. అర్బన్ మండలం 5 గ్రామాలతో చిన్న గా మారింది.మళ్ళీ మండలాన్ని రి ఆర్గనైజ్ చేయాలన్నారు. ప్రజా ప్రతినిదులు లేని ఈ సమయం లో అధికారులు గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకంగా అర్హులకు అవకాశం కల్పించాలన్నారు.మెడికల్ హబ్ గా జగిత్యాల మారిందన్నారు.. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ములసపు లక్ష్మి,మాజీ సర్పంచ్ జయ రాజలింగం, రౌతు గంగాధర్, డీఈ మిలింద్,ఎంపీవో వాసవి,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ దామోదర్ రావు,మాజీ జడ్పీటీసీఎల్లారెడ్డి,నాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, బోనగిరి నారాయణ, వజ్రమ్మ, గడ్డం నారాయణ రెడ్డి, గోడిషెల గంగాధర్, మూలసపు మహేష్, శేఖర్, సద్దాం,రవి, యోహాన్,వైద్య సిబ్బంది,
నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సురక్షిత నీటిని అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీ నగర్ లోని నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ప్రతి రోజు జరుగుతున్న నీటి సరఫరా, మంచినీటి పరీక్షల నిర్వహణ మరియు నీటి శుద్ధి ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు సురక్షిత, శుభ్రమైన నీటిని అందించేందుకు ఈ కేంద్రం నుండి ప్రతి రోజు 30 ఎం.ఎల్.డి నీటిని గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, చిట్యాల, టేకుమట్ల, మొగళ్లపల్లి భూపాలపల్లి మండలాల్లో 196 ఆవాసాలకు శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గొల్ల బుద్దారం మంచినీటి శుద్ధి కేంద్రం నుండి ప్రతి రోజు 9.ఎం.ఎల్.డి నీటిని మల్హర్, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ఆవాసాలు కలిపి మొత్తం 15 ఆవాసాలకు, అలాగే కోనంపేట నీటి శుద్ధి కేంద్రం నుండి మల్హార్, భూపాలపల్లి మండలాల్లోని 23 ఆవాసాలకు సురక్షిత శుద్ధి చేసిన మంచినీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు.

ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించడం ప్రధాన బాధ్యతని, ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రిజర్వాయర్లు నుండి తీసుకున్న నీటిని నీటి శుద్ధి కేంద్రాల్లో శుభ్రపరచి, అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సరఫరా వస్తే ట్యాంకర్లు ద్వారా మంచినీటి సరఫరా చేయాలని అన్నారు. సెంట్రల్ లాబ్ ఏర్పాటు ద్వారా జిల్లా పరిధిలోని అన్ని నీటి శుద్ధి కేంద్రాల పరీక్షలు నిర్వహణకు సెంట్రల్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. ప్రతి రోజు క్రమం తప్పక మంచినీటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు నిర్వహణ వివరాలు రిజిస్టర్లలో నమోదులు పరిశీలించారు. ఆర్ అండ్



బి, పంచాయతి రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న రహదారుల నిర్మాణాల్లో మంచి నీటి పైపు లైన్లు దెబ్బతింటున్నాయని ఆయా శాఖల అధికారులు రహదారుల నిర్మాణం చేపట్టు సమాచారాన్ని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులకు ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులు రహదారుల నిర్మాణాల ప్రతిపాదనలు రూపకల్పనలో మిషన్ బగీరథ వ్యయాన్ని చేర్చాలని సూచించారు. మంచినీటి సరఫరాకు అవసరమయ్యే నిధులు కొరకు ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి వివిధ అంశాలను పర్యవేక్షించి, సమర్థవంతమైన నిర్వహణ అలాగే నీటి నాణ్యతకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి వాటి ఆచరణీయతను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ మాణిక్యాలరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నళిని, డిఈ సంధ్యారాణి, ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ మృతుల ఎక్స్ గ్రేషియా చెల్లింపుకు రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయింపు

## – రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా దేశ చరిత్రలోనే ప్రథమం

జగిత్యాల: గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు మార్గదర్శకాల జీవో ప్రతులను బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సచివాలయంలో టీపీసీసీ ఎన్నారై సెల్ నేతలు డా. బిఎం వినోద్ కుమార్, మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస్ రావ్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అధికారి ఇ. చిట్టిబాబు ఉన్నారు. గల్ఫ్ మృతుల వారసులకు ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) చెల్లింపుకు ప్రభుత్వం రూ.10 కోట్ల 60 లక్షలు కేటాయించిందని, జిల్లా కలెక్టర్ల ద్వారా చెల్లింపులు చేస్తామని మంత్రి తెలిపారు.

ఈ సందర్బంగా టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన గల్ఫ్ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసిందని అన్నారు. మంత్రి పొన్నం చొరవ తీసుకొని గల్ఫ్ సంక్షేమ జీవోల విడుదలకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు ఏ రాష్ట్రంలో లేదని, ఇది దేశ చరిత్రలోనే ప్రథమం అని డా. వినోద్ అన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 2023 డిసెంబర్ 7 తర్వాత మృతి చెందిన గల్ఫ్ కార్మికుల వారసులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రూ.5 లక్షల మృతధన సహాయం కోసం దరఖాస్తు చేరుకోవాలని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి కోరారు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి గల్ఫ్ సంఘాలు, గల్ఫ్ కార్మికులు, గల్ఫ్ జెఏసి పక్షాన భీంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

టీపీసీసీ ఎన్నారై సెల్ బృందం సాధారణ పరిపాలన శాఖ (జిఏడి – ఎన్నారై) ప్రభుత్వ కార్యదర్శి యం. రఘునందన్ రావు, జిఏడి ఎన్నారై ప్రోటోకాల్ విభాగం జాయింట్ సెక్రెటరీ డా. ఎస్. హరీష్, ఎన్నారై అధికారులు బిబిఆర్ కార్తీక్, ఇ. చిట్టిబాబు, రూావ లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి అభినందనలు తెలిపారు.

# సామాన్యుడికి దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు..

## ఏకంగా రూ.100 కు చేరువలో..?

హైదరాబాద్: అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమత లో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు. ఇప్పుడు కూరగాయాల ధరలు పెరగడంతో జనాలు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు. కొందరైతే కూరగాయాల కొనేందుకు ధైర్యం రాక ఉట్టిచేతులతో ఇంటి దారి పడుతున్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయా? అని ఆశగా ఎదురు చూస్తున్నారు. వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.100 పలుకుతోంది. ఏపీ, తెలంగాణలో గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా.. ఇప్పుడు రూ.80కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.50 నుంచి60 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు రూ.100 చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# రంగనాథ్ వర్సెస్ ఆమ్రపాలి...

హైదరాబాద్: తెలంగాణలో ఇప్పుడు హైడ్రానే హాట్ టాపిక్. హైదరాబాద్‌లో ఆక్రమణల కూల్చివేతను మొదట హైదరాబాదీలతో పాటు తెలంగాణ అంతా స్వాగతించింది. అయితే రానురాను హైడ్రా దూకుడుపై విమర్శలు వస్తున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి మానస పుత్రిక అయిన హైడ్రాకు ఐపీఎస్ రంగనాథ్ కమిషనర్‌గా ఉన్నారు. ఇటీవల హైకోర్టు కూడా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మందలించింది. తాజాగా హైడ్రా కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్ మధ్య హైడ్రా చిచ్చు పెట్టింది. జీహెచ్ఎంసీ కమిషనర్, ఐఏఎస్ అమ్రాపాలి జీహెచ్ఎంసీ సిబ్బంది హైడ్రాలో పనిచేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఐఏఎస్, ఐపీఎస్ మధ్య ప్రచ్ఛన్నయుద్ధంగా మారింది. ఇద్దరి దూకుడు.. ఇటు అధికారవర్గాల్లో, అటు రాజకీయవర్గాలో చర్చనీయాంశంగా మారింది. హైడ్రా ఏర్పాట చేసిన కొత్తలో ప్రభుత్వం జీహెచ్ఎంసీ సిబ్బందిని హైడ్రాకు కేటాయించింది. మూడు నెలలుగా హైడ్రాకు పనిచేస్తున్న సిబ్బంది జీహెచ్ఎంసీ నుంచి జీతం తీసుకుంటున్నారు. దీంతో జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రాపాలీ తమ సిబ్బందిని తిరిగి పంపాలని కోరుతున్నారు. వారు చేయాల్సిన పనులు జీహెచ్ఎంసీలో పెండింగ్‌లో ఉంటున్నాయని పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని అమ్రాపాలి కాటా దృష్టికి తీసుకెళ్లారు. వారి వేతనాలు నిలిపివేయాలని కోరారు. అంతేకాకుండా జీహెచ్ఎంసీ నుంచి కేటాయించిన విజిలెన్స్ అధికారులు తిరిగి తమకు పంపించాలని హైడ్రా కమిషనర్‌కు లేఖ రాశారు. అయినా వారు హైడ్రా పరిధిలోనే పనిచేయడంపై అమ్రాపాలి అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీంతో జీహెచ్ఎంసీకి రావాల్సిన సిబ్బందికి డెడ్‌లైన్ విధించారు. ఆలోగా రాకుంటే శాలరీలు నిలిపివేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఈమేరకు రాష్ట్ర ఆర్థిక శాఖకు కూడా లేఖ శారు. అయినా విజిలెన్స్ సిబ్బంది హైడ్రాలోనే పనిచేస్తున్నారు.ఇదిలా ఉంటే.. గతంలో జీహెచ్ంఎసీకి వచ్చే ఫిర్యాదులన్నీ ఇప్పుడు హైడ్రాకు వస్తున్నాయి. ఇది కూడా అమ్రాపాలికి మింగుడు పడడం లేదు. హైడ్రా కారణంగా జీహెచ్ఎంసీ ప్రాధాన్యం తగ్గుతున్నట్లు అమ్రాపాలి భావిస్తున్నారు. ఇదే విషయాన్ని ఆమె హైడ్రా కమిషనర్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిసింది.ఇదిలా ఉంటే.. హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల్లో కొన్నింటిని కమిషనర్ రంగనాథ్ జీహెచ్ఎంసీకి పంపుతున్నారు. జీహెచ్ఎంసీ పనుల్లోనే సిబ్బంది బిజీగా ఉంటున్నారు. ఈ క్రమంలో హైడ్రా నుంచి వచ్చిన ఫిర్యాదులు చూడడం సిబ్బందికి ఇబ్బందిగా మారుతోంది. ఇది కూడా గ్రేటర్ అధికారుల ఆగ్రహానికి కారణమవుతోంది. పీక్స్‌కు చేరుతున్న ఐఏఎస్, ఐపీఎస్ వార్.. ఇప్పుడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# హత్య కేసులో ఐదుగురు అరెస్టు ఏ1 పరారీ

మేడ్చల్: ఈ నెల 4 వ తేదీన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి ఆల్విన్ కాలనీ ప్రాంతంలో జరిగిన వెంకటప్పయ్య రెడ్డి హత్య కేసు ను జగద్గురి గుట్ట పోలీసులు చేధించారు. ఐదు మంది నిందితులు అరెస్టు చేసాం. ఒకరు పరారీ లో వున్నారని బాలానగర్ డీసీపీ కోటిరెడ్డి వెల్లడించారు. నిందితులనుంచి ఒక బంగారు రింగు, ఐదు మొబైల్ ఫోన్లు,,ఒక జ్యూపిటర్ స్కూటీ మరియు ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. మృతుడు కోయ వెంకటప్పన్న రెడ్డి మేఘా ఇంజనీరింగ్ అండ్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్లో ఏజీఎం గా పనిచేస్తున్నాడు. నిందితుల ఏ2 బసిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఏ3- పాశం ప్రసాద్, ఏ4. బుసుపాటి కిరణ్, ఏ5. గడ్డం వెంకటేష్, ఏ . అన్నిక మణి కంఠ లను రిమాండ్ కు తరలించారు. ఏ 1. బత్తిన ద్వారకనాథ్ రెడ్డి పరారీ లో వున్నట్లు డీపీసీ వెల్లడించారు. మృతుడు కాకినాడ షిప్ యార్డ్ లో గతంలో బిజినెస్ చేసాడు.. ద్వారక నాథ్ రెడ్డి అనే వ్యక్తి తో కలిసి బిజినెస్ చేస్తున్న క్రమంలో ఆర్థిక లావాదేవీల విషయంలో తేడా వచ్చింది.. బిజినెస్ ఆర్థిక లావాదేవీలలో భాగంగా ద్వారాకనాథ్ రెడ్డి 28 లక్షలు ఇవ్వాలి అని డీల్ కుదుర్చుకున్నారు.. ఈ నెల 6వతేది డబ్బులు ఇవ్వాల్సి ఉంది.. కానీ ఇవ్వకుండా , ద్వారకానాథ్ రెడ్డి కనిపించకుండా తిరుగుతున్నాడు. వెంకతప్పన్న రెడ్డి ద్వారాకరెడ్డి ఇంటికి వెళ్లి కూడా డబ్బులు విషయంలో మాట్లాడాడు.. డబ్బులు ఇవ్వకుండా ఉండాలని భావించిన ద్వారాకరెడ్డి ఐదు మంది వ్యక్తులను కిడ్నాప్ చేయడానికి మాట్లాడుకున్నాడు.. ఐదుగురు నిందితులు కడప జిల్లా వాసులు. పక్క రెక్కీ నిర్వహించి కిడ్నప్ చేయాలని స్కెచ్ వేశారు. వెంకటప్పన్న రెడ్డి ఆఫీస్ నుండి ఇంటికి వస్తున్న క్రమంలో కారును అడగించి మత్తు ఇచ్చి బీచ్ పల్లి వద్ద కృష్ణ నదిలో పడేసారు. దాదాపు 15 కిలోమీటర్ల దూరంలో కృష్ణానదిలో మృతదేహం గుర్తించాం. 100 సీసీ కెమెరాలు, ఇతర టెక్నికల్ ఏవిడెన్స్ ఆధారంగా దర్యాప్తు చేసామని అయన అన్నారు.

# సూది ముట్టని డాక్టర్‌పై విచారణ

- ఆదేశించిన డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్ నాయక్
- డిప్యూటీ డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో ఎంక్వయిరీ
- రెండు పీహెచ్‌సీల్లో సిబ్బందిని విచారించిన అధికారులు
- పత్రికలో వచ్చిన అన్ని అంశాలపై వివరణ తీసుకున్నట్టు సమాచారం




ఖమ్మం: 'సూది ముట్టడు.. సిరంజి పట్టడు.. ఆ డాక్టర్ డ్యూటీయే సపరేటు' శీర్షికన 'నవతెలంగాణ' దినపత్రికలో ఈ నెల 7వ తేదీన ప్రచురితమైన కథనంపై తెలంగాణ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్ స్పందించారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం మంచుకొండ పీహెచ్‌సీ డీడీవో/ మెడికల్ ఆఫీసర్‌గా డిప్యూటేషన్‌పై గత నెల 12వ తేదీన బదిలీ అయిన డాక్టర్ కె.రమేష్ ఓపీ విధులను నిర్లక్ష్యం చేస్తుం డటంపై వివరణ కోరారు. పత్రికలో డాక్టర్ రమేష్‌పై వచ్చిన ఆరోపణల పై విచారణ నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు డీఎంహెచ్ ఓ డాక్టర్ వి.సుబ్బారావు ఆదేశాలతో డిప్యూటీ డీఎంహెచ్ఓ సైదులు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు. కొణిజర్ల పీహెచ్‌సీ నుంచి డాక్టర్ రమేష్ గత నెల డిప్యూటేషన్‌పై మంచుకొండ పీహెచ్‌సీకిబదిలీ అయ్యారు. నాటి నుంచి ఇప్పటివరకు ఒక్కరోజు కూడా మంచు కొండ పీహెచ్‌సీలో ఓపీ చూసిన దాఖలాలు లేవు. పైగా కొణిజర్ల పీహెచ్‌సీలోనే అటెండెన్స్ రిజిస్టర్‌లో ఓడీగా పేర్కొంటున్నారు. రమేష్‌ను డిప్యూటేషన్‌పై మంచుకొండ పంపినప్పుడే ముదిగొండ మండలం వల్లభి పీహెచ్‌సీ నుంచి డిప్యూటేషన్‌పై శారదను కొణిజర్ల పీహెచ్‌సీకి బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో మంచుకొండలో ఓపీతో పాటు డీడీవో బాధ్యతలు చూడాల్సిన డాక్టర్ రమేష్ ఇక్కడ విధులు నిర్వహించకుండా కొణిజర్ల వెళ్తున్నారని పత్రికలో కథనం వచ్చింది. దీంతో పాటు మరికొన్ని ఆరోపణ లు కూడా రమేష్‌పై వచ్చాయి. కొణిజర్ల మండలం పెద్దగోపతి మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్నప్పుడు అక్కడి పీహెచ్‌సీకి కేటాయించిన కొత్త ల్యాప్‌టాప్‌ను నిబంధనలకు విరుద్ధంగా అతనితో పాటే తీసుకొచ్చుకు న్నారు. ఫలితంగా పాత ల్యాప్‌టాప్‌తోనే అక్కడ వెళ్లదీయాల్సి వస్తోంది. సిబ్బంది సముపార్జిత సెలవుల విషయంలోనూ ఆరోపణలు వచ్చాయి. మంచుకొండతో పాటు కొణిజర్ల, పెద్దగోపతి పీహెచ్‌సీల్లో డాక్టర్ రమేష్ విధి నిర్వహణలో వ్యవహరించిన తీరుపై సిబ్బందిని ఉన్నతాధికారులు ఆరా తీసినట్టు తెలుస్తోంది. ముందుగా మంచుకొండ పీహెచ్‌సీలో విచారణ నిర్వహించిన అధికారులు ఆ తర్వాత కొణిజర్ల పీహెచ్‌సీలోనూ విచారణ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ, అడిషనల్ డీఎంహెచ్ఓ విచారణ నిర్వహి స్తుండగా డీఎంహెచ్‌వో సైతం అక్కడికి వెళ్లడం వల్ల సిబ్బందిని ప్రభావితం చేసినట్టు వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. విచారణలో భాగంగా డాక్టర్ రమేష్ తాను విధుల్లో నిర్లక్ష్యం వహించలేదని, తనపై వచ్చిన ఇతర ఆరోపణలకు సంబంధించి కూడా రాతపూర్వకంగా వివరణ ఇచ్చినట్టు సమాచారం.

# తెరపైకి కొండా రాజీనామా... అంతా వారి సృష్టేనా

వరంగల్: రాజకీయాల్లో ఎదుటి వారిని దెబ్బతీసేందుకు అసత్య ప్రచారాలు.. నిరాధార ఆరోపణలే ఎక్కువ. ప్రత్యర్థిని మానసికొంగా దెబ్బతీసేందుకు అదో రకమైన రాజకీయం. నిన్నామొన్నటి వరకు తెలంగాణ రాష్ట్రంలో కొండా సురేఖ ఎపిసోడ్ సృష్టించిన ప్రళయం అంతాఇంతా కాదు. రాజకీయాల నుంచి ఏఖంగా సినీ పరిశ్రమకు వివాదం పాకింది. కేటీఆర్‌ను టార్గెట్ చేసి విమర్శలు చేసే క్రమంలో మధ్యలో కొండా సురేఖ.. సినీనటుడు నాగార్జునను లాగారు. అతని కొడుకు నాగచైతన్య-సమంత విడాకులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దాంతో ఆ వ్యాఖ్యలు కాస్త దుమ్మురుమారం రేపాయి.గతంలో ఎన్నడూ లేని విధంగా ఓ మంత్రి సినీనటుడి మీద ఆరోపణలు చేసినందుకు.. ఈసారి సినీలోకం మొత్తం ఏకమైంది. ముక్తకంఠంతో కొండా సురేఖ వ్యాఖ్యల్ని ఖండించారు. ఆమెకు హెచ్చరికలు జారీ చేశారు. అటు నాగార్జున సైతం ఈ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్నారు. ఆమెపై క్రిమినల్ చర్యలకు దిగారు. పరువు నష్టం దావా వేశారు. ఇక నాగార్జున భార్య అమల అయితే ఏకంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీతో మాట్లాడారని ప్రచారం జరిగింది. ఏకంగా కొండా సురేఖ చర్యలు తీసుకుంటారని టాక్ నడిచింది.వీటన్నింటి క్రమంలో కొండా సురేఖ పొలిటికల్ లైఫ్ ఇక ప్రశ్నార్థకంలో పడిందనే అందరూ భావించారు. ఒకానొక సందర్భంలో ఆమె మంత్రి పదవి నుంచి తప్పుకుంటున్నారని ప్రచారం కూడా జరిగింది. ఏఐసీసీ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందని, మంత్రి పదవికి సురేఖను రాజీనామా చేయమన్నారని వినిపించింది. అయితే.. అదంటే వట్టిదే అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొట్టివేసింది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ నిన్న ఇదే విషయమై క్లారిటీ కూడా ఇచ్చారు. ఏఐసీసీ నుంచి సురేఖను వివరణ కోరింది అవాస్తవమని చెప్పుకొచ్చారు.ఈ ప్రచారం వెనుక ఉ న్నది బీఆర్ఎస్ పార్టీనే అని తెలుస్తోంది. కేవలం కాంగ్రెస్ పార్టీని అభాసుపాలు చేయడానికే గులాబీ పార్టీ సురేఖ రాజీనామా అంశాన్ని తెరమీదకు తెచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. సినీతారలు స్పందించడం వెనుక కూడా బీఆర్ఎస్ నేతలే ఉన్నారని పుకార్లు షికారు చేస్తున్నాయి. రాజకీయంగా లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ ఇంత డ్రామా ఆడినట్లుగా కాంగ్రెస్ వర్గాలు సైతం ఆరోపిస్తున్నాయి. బీఆర్ఎస్ కుట్రలను తెలుసుకోలేని పరిస్థితిలో కాంగ్రెస్ హైకమాండ్ లేదని, ఇలాంటి రాజకీయాలు పనికిరావని కాంగ్రెస్ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. మైండ్ గేమ్‌లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మంత్రి రాజీనామా ప్రచారాన్ని జోరుగా సాగించారని.. సురేఖతో రాజీనామా చేయించేందుకు మాత్రం కాంగ్రెస్ హైకమాండ్ సిద్ధంగా లేదని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి.మరోవైపు.. నిన్న ప్రభుత్వం నిర్వహించిన ఓ కార్యక్రమంలోనూ కొండా సురేఖకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం కనిపించింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న సురేఖకు ముఖ్యమంత్రి రేవంత్ ప్రాధాన్యం కల్పించారు. ఈ పరిణామాన్ని చూసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు నోళ్లు కరుచుకున్నట్లుగా తెలిసింది. మంత్రి పదవి పోతుందని భావిస్తే.. ప్రభుత్వం మళ్లీ పెద్దపీట వేస్తున్నదే అని ఆశ్చర్యానికి గురయ్యారట. అంత ప్లాన్ చేసినప్పటికీ ఇలా దెబ్బకొచ్చిందే అని లోలోపల మదనపడుతున్నారని పొలిటికల్ వర్గాలో టాక్ నడుస్తోంది.

# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ హల్చల్

**మహిళా బస్ కండక్టర్ తో వాగ్ వివాదం పోలీస్ స్టేషన్ ముందు ధర్నా**

మేడ్చల్: కొయ్యల సరిత అను మహిళ ఈసీఐఎల్ నుండి ఉప్పల్ వెళ్ళు బస్సులో ప్రయాణ నిమిత్తం ఎక్కడం తో బస్ కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గద్ద శ్రీదేవి టికెట్ కోసం త్తం ఆధార్ కార్డు అడిగింది. సరిత చిరిగివున్న ఫోటోతో సరిగా లేని ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన ఆధార్ కార్డు చూపించడంతో కండక్టర్ శ్రీదేవి ఏపీకి సంబంధించిన ఆధార్ కార్డు చెల్లదని మీరు టికెట్ తీసుకొని ప్రయాణం చేయాలనిచెప్పింది. అయినా వినకుండా కండక్టర్ పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, బూతులు తిడుతూ ఆమెపై చేయి చేసుకొని బస్సు దిగి బస్సు ముందర రోడ్డుపై పడుకొని ప్రయాణికులకు, సిబ్బందికి ఆటంకం కలిగింది. దాంతో కండక్టర్ శ్రీదేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు మహిళను తరలించే చే సమయంలో దురుసుగా ప్రవర్తిస్తూ మహిళా పోలీసులను కాళ్లతో తన్ని బూతు మాటలు తిట్టింది. పిఎస్ మెయిన్ గేట్ లో గత మూడు రోజులుగా కూర్చొని ధర్నా చేస్తూ ధర్నా చేస్తున్నానని చెబుతూ పోలీస్ సిబ్బందికి విధులు నిర్వహించకుండా ఆటంకం కలిగించింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు ఇబ్బంది కలిగిస్తూ ఉండడంతో మహిళా పోలీస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు. తీగ లాగితే డొంక కదిలినట్లు, సరిత గతంలో కూడా సరూర్ నగర్ పిఎస్ నందు ఈ విధంగా ప్రవర్తించడంతో అంబర్పేట్ పిఎస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వెంకటాపురం పోలీస్ స్టేషన్, హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లలో వివిధ సెక్షన్ల కింద కేసులో నమోదు ఐనట్లు తెలిసింది.

ఈమె ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులను బెదిరిస్తూ వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ వారిని డబ్బులు డిమాండ్ చేస్తూ ఉండడంతో ఆమెపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు.

# ఎవరికి వారే... యమునా తీరే

**కమలంలో అందరూ అంతేనా**

హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ ఇద్దరు కేంద్రమంత్రులు సహా 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు, ఓ ఎమ్మెల్సీ, ఒక రాజ్యసభ సభ్యుడితో.. గతానికి ఇప్పటికి బలంగా ఉన్నాం..లీడర్లు పార్టీని పరుగులు పెట్టిస్తారని భావించింది క్యాడర్. అయితే తామొకటి తలిస్తే..కీలక నేతలు మరొకటి చేస్తున్నారని క్యాడర్ గుసగుసలు పెట్టుకుంటున్నారట.తెలంగాణ బీజేపీ ప్రజాప్రతినిధులుగా ఉన్నవాళ్లలో ఒకరిద్దరు తప్ప అందరూ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉన్నవారే. వీరంతా కలిసికట్టుగా పనిచేసిన, వ్యక్తిగతంగా పనిచేసిన ప్రజలను తమ వైపు ఆకర్శించదగ్గ నేతలే. కానీ ఏ ఇద్దరు ప్రజాప్రతినిధులు కలిసినా పార్టీలో గ్రూపు తగాదాలు సమిసిపోయాయన్న ప్రచారం జరుగుతుంది.అంటే నేతల మధ్య గ్యాప్ ఎంత పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఎమ్మెల్యేలు, ఎంపీలు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని క్యాడర్ గుస్సా మీదున్నట్లు తెలుస్తోంది. ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో రెండు గ్రూపులు ఉన్నాయని, ఎంపీలలో కూడా అదే పరిస్థితి ఉందని పార్టీలో చర్చ నడుస్తోంది. ఇక పార్టీ కార్యక్రమాలను కూడా పూర్తిస్థాయిలో విజయవంతం చేయలేకపోతున్నారట.కనీసం పార్టీ సమావేశాలు పెడితే వచ్చేందుకు కూడా ప్రజాప్రతినిధులు ఇష్టపడటం లేదట. తాజాగా జేపీనడ్డా రాష్ట్ర నేతలతో మీటింగ్ ఏర్పాటు చేస్తే కూడా కొంతమంది ప్రజాప్రతినిధులు కావాలనే గైర్హాజరయ్యారని పార్టీలో టాక్ నడుస్తోంది. కొద్ది రోజుల క్రితం బీజేఎల్పీలో ప్రజాప్రతినిధులు సమావేశం అయ్యారు. ఆ భేటీలో రైతు రుణమాఫీపై దీక్ష చేయాలని డిసైడ్ చేశారు. అందరూ ఓకే అన్నప్పటికీ ఆ కార్యక్రమం నాలుగు సార్లు వాయిదా పడిందట. చివరకు దీక్ష చేసినా ప్రజాప్రతినిధులందరూ హాజరు కాలేదు. సీనియర్లు, కీలక నేతలు కూడా ఈ దీక్షకు మొహం చాటేయడంతో పార్టీలో ఏం జరుగుతోందన్న చర్చ మొదలైంది.ఇక పార్టీ నేతలకు, ప్రజాప్రతినిధుల మధ్య కూడా గ్యాప్ పెరిగిందన్న చర్చ కూడా ఉంది. పార్టీ తమకు కనీస గౌరవం ఇవ్వడం లేదని తమ సన్నిహితుల దగ్గర చెప్పుకుంటున్నారట ప్రజాప్రతినిధులు. పార్టీ కార్యక్రమాలకు తమను ఆహ్వానించడం లేదని.. తాము అందుబాటులో ఉన్నా పిలవడం లేదన్న బాధలో ఉన్నారట. ప్రజాక్షేత్రంలో గెలిచి వచ్చినా పార్టీలో మాత్రం గెలవలేకపోతున్నామన్న భావనలో ఉన్నారని చర్చ జరుగుతోంది. ప్రజాక్షేత్రంలో గెలవలేని నేతలు పార్టీ పదవుల పేరుతో తమపై పెత్తనం చేయడం ఏంటంటూ అసంతృప్తితో ఉన్నారట ప్రజాప్రతినిధులు. ఇక కొందరు ప్రజాప్రతినిధుల తీరుపై పార్టీ గుర్రుగా ఉన్నట్టు సమాచారం. మరోవైపు నేతలు పార్టీ బలోపేతం కోసం పనిచేయకుండా వ్యక్తిగత ఇగోలకు పోయి పార్టీని మరింత ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టడంపై జాతీయ నాయకత్వం ఆరా తీసినట్టు తెలుస్తోంది.నేతలంతా ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకునేందుకు ఢిల్లీ బాట పడుతున్నారని పార్టీ ఆఫీస్‌లో చర్చ నడుస్తోంది. దీంతో జాతీయ నాయకత్వం వారికి సర్దిచెప్పేందుకు ప్రయత్నాలు చేస్తోందని సమాచారం. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికల బిజీలో ఉన్న జాతీయ నాయకత్వం.. త్వరలోనే రాష్ట్ర నేతలను సెట్ చేసేందుకు రంగంలోకి దిగబోతుందని అంటున్నారు కొంతమంది నేతలు.

# తెలంగాణలో టీడీపీకి స్పేస్ ఉందా...

హైదరాబాద్: రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో డీలాపడ్డ టీడీపీకి పూర్వవైభవం తెచ్చేలా అడుగులు పడుతున్నాయా అంటే..అవుననే ఆన్సర్ వినిపిస్తోంది. దీనికి మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కామెంట్స్ బలం చేకూరుస్తున్నాయి. తాను త్వరలో టీడీపీలో చేరుతానని ఆయన ప్రకటించారు. తెలంగాణలో టీడీపీకి అభిమానులు ఉన్నారని.. త్వరలోనే పార్టీకి గత వైభవం తీసుకొస్తానంటున్నారు. చంద్రబాబుతో భేటీ అయిన తర్వాత ఈ ప్రకటన చేశారాయన.తీగల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. తాను మనవరాలి పెళ్లి ఆహ్వాన పత్రిక ఇవ్వడానికే చంద్రబాబుతో భేటీ అయినట్లు మల్లారెడ్డి చెప్పారు. తీగల కృష్ణారెడ్డి మాత్రం తాను వంద శాతం టీడీపీలో చేరతానంటూ తేల్చేశారు. ఆ ప్రకటన చేసిన సమయంలో..మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆయన పక్కనే ఉన్నారు. కానీ ఈ వ్యవహారంపై రియాక్ట్ అయ్యేందుకు నిరాకరించారు మల్లారెడ్డి. ఇద్దరు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఓ మాజీ ఎమ్మెల్యే చంద్రబాబుతో భేటీ అవడం మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసింది.విభజన తర్వాత ఏపీలో టీడీపీ, తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. 2014లో టీడీపీ నుంచి గెలిచిన 15 మంది ఎమ్మెల్యేలు వరుస పెట్టి గులాబీ గూటికి చేరారు. చివరకు టీడీఎల్పీ బీఆర్ఎస్‌లో విలీనం అయి పోయింది. ఆ తర్వాత తెలంగాణలో టీడీపీ వీక్ అయిన పరిస్థితులు కనిపించాయి. 2018లో టీడీపీ, కాంగ్రెస్, వామపక్షాలు పొత్తులో పోటీ చేశాయి. అయినా అప్పుడు బీఆర్ఎస్ ప్రభంజనాన్ని అడ్డుకోలేక పోయాయి. ఆ తర్వాత టీడీపీలో ముఖ్యనేతలంతా బీఆర్ఎస్‌లోకి వెళ్లిపోయారు. దాంతో గతేడాది జరిగిన తెలంగాణ ఎన్నికలను లైట్ తీసుకుంది టీడీపీ. ఇప్పుడు ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ.. తెలంగాణపై ఫోకస్ పెట్టాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. తిరిగి గత వైభవాన్ని తెచ్చుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అందులో భాగంగానే తీగల కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, అతని అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి చంద్రబాబును కలిసినట్లు చర్చ జరుగుతోంది.తీగల కృష్ణారెడ్డి, మల్లారెడ్డి ఇద్దరి రాజకీయ ప్రస్థానం టీడీపీలోనే స్టార్ట్ అయింది. తీగల కృష్ణారెడ్డి టీడీపీ కార్పొరేటర్‌గా గెలిచి హైదరాబాద్ మేయర్‌గా పనిచేశారు. ఇక మల్లారెడ్డి టీడీపీ నుంచి పోటీ చేసి 2014లో మల్కాజ్‌గిరి ఎంపీగా గెలిచారు. అలా ఈ ఇద్దరికీ చంద్రబాబుతో టీడీపీతో విడదీయలేని బంధం ఉంది. అందుకే తిరిగి సొంత గూటికి చేరేందుకు రెడీ అయ్యారు తీగల కృష్ణారెడ్డి. మల్లారెడ్డి మాత్రం డైలమాలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఒకవేళ మల్లారెడ్డి సైకిల్ ఎక్కితే ఖాళీగా ఉన్న తెలంగాణ టీడీపీ అధ్యక్ష పదవిని ఆయనకు ఇస్తారన్న టాక్ వినిపిస్తోంది. మల్లారెడ్డి కూడా టీడీపీకి దగ్గరై.. తెలంగాణలో తన వ్యవహారాలనే చక్కబెట్టు కోవాలని ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం ఉంది.వాస్తవానికి తెలంగాణలో టీడీపీకి అభిమానులు బానే ఉన్నారు. హైదరాబాద్, ఖమ్మంలో టీడీపీకి మంచి పట్టుంది. టీడీపీ కోర్ ఓటు బ్యాంకైన కమ్మ ఓటర్లు హైదరాబాద్‌లో పలు నియోజకవర్గాల్లో గెలుపోటములను డిసైడ్ చేస్తారు. మరికొన్ని సెగ్మెంట్లలో సెటిలర్ల ఓట్లు ఎక్కువగానే ఉంటాయి. ఖమ్మంలోనూ కమ్మ ఓటర్లు ఉండటం..విజయవాడకు బార్డర్‌గా ఉన్న జిల్లా కావడంతో అక్కడ కూడా టీడీపీకి అంతో ఇంతో పట్టుంది.అందుకే తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీకి హైదరాబాద్, ఖమ్మంతో పాటు మిగతా జిల్లాల్లో 15 సీట్లు వచ్చాయి. అంతేకాదు ఏపీలో చంద్రబాబు అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లో జనం రోడ్ల మీద వచ్చి ఆందోళనలు చేశారు. ఇలా టీడీపీకి, చంద్రబాబుకు తెలంగాణలో ఫ్యాన్ బేస్ ఉంది. అయితే గెలిచేంత పట్టు ఉందా లేదా అన్నదే చర్చ. ఎలా అయినా తెలంగాణలో ప్రభావం చూపేంత పట్టు సాధించాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారంలోకి వస్తామా రామా అన్నది పక్కన పెడితే డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉండాలని..హంగ్ వస్తే కీలకంగా మారాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.తీగల కృష్ణారెడ్డి పొలిటికల్ స్ట్రాటజీ ఏంటి.? మల్లారెడ్డి టీడీపీలోకి వెళ్తారా లేదా అన్నది ఇప్పటికైతే చర్చనీయాంశమే. తెలంగాణలో టీడీపీ వ్యూహం ఫలిస్తుందా.. తెలంగాణ వాకిట్లో చంద్రబాబు పెడుతున్న గొబ్బెమ్మలు నిలబడుతాయా లేదా అన్నది మాత్రం కొన్నాళ్లు వేచి చూడక తప్పదు.

# నాలుగు కార్పొరేషన్లుగా మహానగరం

హైదరాబాద్: జీహెచ్ఎంసీ ఎన్నికలు, హైదరాబాద్ గురించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. 2026లో జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహిస్తామన్న మంత్రి.. హైదరాబాద్‌ను మొత్తం 4 కార్పేషన్లుగా విభజిస్తామని చెప్పారు. ఎన్నికలు జరిగిన తర్వాత నలుగురు మేయర్లను ఎన్నుకుంటారని వివరించారు.హైదరాబాద్ మహా నగరంలో జనాభా కోటిన్నరకు చేరింది. దీంతో జీహెచ్ఎంసీ ని 4 కార్పొరేషన్లుగా మార్చనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. రాబోయే ఎన్నికల్లో నలుగురు మేయర్లను ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. ఈ నగరాన్ని ప్రపంచపటంలో ఉ ంచేందుకు రూ.30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నట్టు వెల్లడించారు. అమెరికా తర్వాత అత్యధికంగా ఎంఎన్సీ హెడ్ క్వార్టర్స్ హైదరాబాద్‌లోనే ఉండనున్నాయని మంత్రి వ్యాఖ్యానించారు.అసోచామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమిట్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. రీజినల్ రింగ్ రోడ్డుతో హైదరాబాద్ మహానగర రూపు రేఖలు మారిపోతాయని మంత్రి వివరించారు. దాదాపు రూ.30వేల కోట్లతో చేపట్టే ఈ ప్రాజెక్టుకు కేంద్రం సాయం అందిస్తోందన్నారు.మరో రెండు నెలల్లో రీజినల్ రింగు రోడ్డుకు టెండర్లు పిలుస్తామని మంత్రి వెంకట్ రెడ్డి వెల్లడించారు. మూసీ సుందరీకరణకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని.. దీనివల్ల హైదరాబాద్, నల్గొండ, రంగారెడ్డి, జిల్లాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు. మూసీ కంటే విషపూరితమైన సబర్మతిని ప్రక్షాళన చేసి మంచినీరు ప్రవహించే విధంగా మార్చారని మంత్రి గుర్తు చేశారుపరిశ్రమల నుంచి వచ్చే రసాయనాల తోపాటు మురికి నీరంతా మూసీలోకే వస్తోందని మంత్రి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మూసీ సుందరీకరణ పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని.. గత ప్రభుత్వ హయాంలోనే మూసీ నది ఆక్రమణలపై మార్కింగ్ చేశారని వివరించారు.మూసీ ప్రక్షాళన అంశం ఇప్పటికే రాజకీయ మంటలు రేపుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల సవాళ్లు, ప్రతిసవాళ్లకు వేదికగా నిలుస్తోంది. మూసీ రివర్ బెడ్ లోని ఆక్రమణలను తొలగించడం, మూసీ మురుగు నీటి శుద్ధీకరణ, సుందరీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50లక్షల కోట్ల ప్రాజెక్టుకు డిజైన్ చేసింది. మూసీ నదిపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్న రైతులు ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో ఉన్నారు.ప్రభుత్వం ఎస్టీపీలతో మురికి నీటిని శుద్ధి చేసి, గోదావరి జలాలతో నింపి, రైతులకు మంచినీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతోందని అధికార కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి పరివాహక ప్రాంత ప్రజలను కాలుష్యం నుంచి విముక్తి కలిగించాలని ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతుంటే, ప్రతిపక్షాలు కుట్రలు పన్ని అడ్డుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మూసి బ్యూటిఫికేషన్ సాధ్యమేనా....

హైదరాబాద్: తెలంగాణలో పది నెలల క్రితం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొలువుదీరిని కాంగ్రెస్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మురికి కూపంగా మారిన మూసీని ప్రక్షాళన చేస్తామని ముందుకు వచ్చింది. ఇందుకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చువుతుందని అంచనా వేసింది. ఇప్పటి వరకు దేశంలోనే అతి పొడవైన గంగా నది ప్రక్షాళనకు కూడా ఇంత భారీగా నిధులు ఖర్చు చేయలేదు. నమామి గంగే పేరుతో చేపట్టిన రివర్ ఫ్రంట్ ప్రాజక్టులన్నీ విఫలమయ్యాయి. ఇలాంటి పరిస్థితిలో లక్షన్నర కోట్లకుపైగా ఖర్చు చేసినా మూసీ ప్రక్షాళన సాధ్యమవుతుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విఫలమైతే కాళేశ్వరం తరహాలోనే భారీగా నిధిలో మూసీలో పోసినట్లే అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సాధ్యాసాధ్యాలు ఆలోచించకుండా నిర్ణయం తీసుకోవడం సరికాదంటున్నారు నిపుణులు. శాస్త్రీయ అధ్యయనం, పర్యావరణ పరిస్థితులను అధ్యయనం చేయకుండా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ముందస్తుగా పూర్తి చేయకుండా మూసీ రివర్ ఫ్రంట్ సక్సెస్ కాదని పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు దేశంలో శుద్ధి చేసేందుకు చేపట్టిన ప్రాజెక్టులను ఇందుకు ఉదహరిస్తున్నారు. ఇక ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లు కూల్చడంపైనా అభ్యంతరాలు చెబుతన్నారు.

గంగా నది కోసం..

హిందువులు పవిత్రంగా భావించే జీవనది గంగ. దీనిని శుద్ధి చేయడానికి కేంద్రలోని మోదీ సర్కార్ పదేళ్ల క్రితం నమామి గంగే పేరుతో శుద్ధి పనులు చేపట్టింది. కాలుష్య రహితంగా గంగా నదిని తీర్చిదిద్దుతామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారు. అయినా నీరు శుద్ధి కాలేదు. నదిలో 50 శాతానికిపైగా మురుగునీరే అని ఎన్‌జీటీ తెలిపింది. ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన శుద్ధి ప్లాంట్లు సరిగా పనిచేయడం లేదని అంటున్నారు.నమామి గంగే ప్రాజెక్టు విఫలం కావడానికి కొన్ని కారణాలను గుర్తించారు. వ్యవసాయ, మానవ వ్యర్థాలతోపాటు పారిశ్రామిక వ్యర్థాలను నదిలోకి వదులుతుండడమే కాలుష్యానికి ప్రధాన కారణంగా గుర్తించారు. గతంలో రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో గంగా యాక్షన్ ప్లాన్ చేపట్టారు. 2016 నాటికి రూ.6,788,78 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటి వరకు గంగా నది శుద్ధికి 409 ప్రాజెక్టులు చేపట్టారు. అయితే ఈ నిధులన్నీ గంగపాలయ్యాయి.

బిలాస్‌పూర్ రివర్ ఫ్రంట్..

గుజరాత్‌లో ఆరు దశాబ్దాల క్రితంనాటి ప్రతిపాదనలను తెరపైకి తెచ్చి సబర్మతి యాక్షన్‌ప్లాన్ ను చూసి ఛత్తీస్‌గడ్‌లోని బిలాస్‌పూర్‌లో ఈ ప్రాజెక్టు ప్రారంభించారు. నగరంలో ప్రవహిస్తున్న ఆర్పా నదిని శుద్ధి చేయడమే దీని లక్ష్యం. అయితే ప్రాజెక్టు ప్రారంభించిన కొద్ది రోజులకే పనులు అటకెక్కాయి. రూ.1000 కోట్లు నిరుపయోగంగా మారాయి.గుజరాత్‌లోని సబర్మతీ నదిని శుద్ధి చేసేందుకు 2005లో సబర్మతీ యాక్షన్‌ప్లాన్ పేరుతో రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు తీసుకొచ్చారు. మోదీ మానస పుత్రికగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. ఇప్పటి వరకు రెండు విడతల్లో రూ. 1,400 కోట్లు ఖర్చు చేశారు. నదిలో నీటిని మాత్రం శుద్ధి చేయలేదు. అహ్మదాబాద్ శివారుల్లో పారిశ్రామిక వేత్తలు, స్థానిక రాజకీయ నాయకులు ఈ ప్రాజెక్టును ముందుకు సాగనివ్వలేదు. ప్రధాని మోదీ స్వయంగా దృష్టిపెట్టినా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ట్యాంకుల నిర్వహణ లోపాలతో మురుగు కాలువలుగానే మిగిలింది.

ద్రవ్యావతి రివర్ ప్రాజెక్టు

రాజస్థాన్‌లో ప్రవహిస్తున్న ద్రవ్యావతి నది పునరుజ్జీవం కసం 2015లో అప్పటి ప్రభుత్వం రూ.1,676 కోట్లతో ద్రవ్యావతి రివర్ ప్రాజెక్టు చేపట్టింది. 47.7 కిలోమీటర్ల పొడువునా నదిని శుద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జైపూర్ డెవలప్‌మెంట్ అథారిటీ రోజుకు 170 మిలియన్ లీటర్ల నీరు శుద్ధి చేయాలనిలక్ష్యంగా పెట్టుకుంది. నది ఒడ్డున మొక్కల పెంపకం, కొత్త నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది. 2018 నాటికి పూర్తికావాల్సిన ప్రాజెక్టు మధ్యలోనే ఆగిపోయింది.

నర్మదా యాక్షన్ ప్లాన్

మధ్యప్రదేశ్, గుజరాత్‌లో ప్రవహించే నర్మదా నది పరిరక్షణకు నీటిశుద్ధికి నదిపై పెద్ద డ్యామ్ నిర్మాణం క ఓసం నర్మదా యాక్షన్ ప్లాన్ ను మధ్యప్రదేశ్ ప్రభుత్వం చేపట్టింది. పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలువకుండా చర్యలు తీసుకుంటామని రూ.15 వేల కోట్లు ఖర్చు చేసింది. అయితే వ్యర్థాలు రాకుండా కట్టడి చేయడంలో విఫలమైంది. తర్వాత పనులు అటకెక్కాయి.

ములా?ముటా ఆర్ఎఫ్‌డీ ప్రాజెక్ట్

ఇక మన పొరుగున ఉన్న మహారాష్ట్రలోని పూణె నగరం గుండా ప్రవహించే ములా?మటా నదులను 44 కిలోమీటర్లు శుద్ధి చేయడానికి ములా?ముటా పూణె రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు చేపట్టారు. నది నీటిని శుద్ధి చేయడం, నది ఒడ్డున 50 హెక్టార్ల విస్తీర్ణంలో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు, వాణిజ్య సముదాయాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. .నదీ పరీవాహక ప్రాంతాలను ఖాళీ చేయించింది. తర్వాత నీటి శుద్ధిని గాలికి వదిలేసింది.

విశ్వామిత్ర రివర్ ప్రాజెక్ట్

గుజరాత్‌లోనివడోదరా నగరానికి వరదలు రాకుండా విశ్వామిత్ర రివర్ ప్రాజెక్టును 2010లో చేపట్టింది.వరదల మాట ఏమోగానీ భారీ ఎత్తున భూ ఆక్రమణలు జరిగాయి. నది నీటిని శుద్ధి చేసే సీవరేజ్ ట్రీట్‌మెంట్ వ్యవస్థ నిర్వహణ సరిగా లేక నది శుద్ధి కాలేదు. నది ఒడ్డున ఇళ్లు కూల్చివేయించిన నేతలు తర్వాత వాటిని ఆక్రమించు కున్నారు.

చంబల్ రివర్ ఫ్రంట్

రాజస్థాన్‌లోని కోటాలో ప్రవహిస్తున్న చంబల్ నది శుద్ధి కోసం చంబల్ రివర్ ఫ్రంట్ చేపట్టారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రాచరికం ఉట్టిపడేలా 26 ఘాట్లు నిర్మించారు. ఇది నాణేనికి ఒకవైపే. మరోవైపు ఘాట్లు నిర్మించిన స్థానంలో భూములకు పరిహారం చెల్లించలేదు. రివర్ ఫ్రంట్ ఆకర్షిస్తున్నా.. నదీ జలాల శుద్ధిమాత్రం జరుగలేదు.

# పెద్దపల్లి పట్టణాన్ని సుందరికరించడమే లక్ష్యం

**పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి: పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధి రంగంపల్లి ప్రాంతంలోని 11వ వార్డులో టీ.ఎఫ్.ఐ.డి.సి ప్యాకేజీ -6 ద్వారా ?91.50 లక్షల నిధులతో 8వ వార్డులో శివపురి కాలని రోడ్డు వద్ద ?29 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాన్ని సుందరికరించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అనేక పథకాలను అమలు చేసి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల బిల్లులను చెల్లించాలి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగకు.. పెండింగ్ బిల్లులు ఇచ్చి సర్పంచుల కుటుంబాలలో వెలుగును నింపాలని... తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ఐకాస అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ కోరారు. సర్పంచులు వడ్డీలకు తెచ్చి గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు... బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలిపారు. అనేక మంది సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతు న్నారని... కొంత మంది సర్పంచులు గతంలో ఆత్మహత్యలు చేసుకొని చనిపోయారని వెల్లడించారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా... పెండింగ్ బిల్లులు చెల్లించకుండా సర్పంచుల మీద కక్ష సాధింపులకు పాల్పపడడం సరికాదన్నారు. గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా... గ్రామ అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. కావున ఈ దసరా పండగకు మా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని... లేనిపక్షంలో దసరా పండుగ తర్వాత 15వ తేదీన సర్పంచుల సంఘం ముఖ్య నాయకులు సమావేశమై... ప్రభుత్వంపై ఆందోళన ఉద్యమాలు కార్యక్రమాలు చేపట్టి తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.

# ఎగ్జిట్ పోల్స్... మళ్లీ తప్పులు

న్యూఢిల్లీ: హర్యానాలో భారతీయ జనతా పార్టీ విజయం అసాధారణంగా కనిపిస్తోంది ఎందుకంటే కౌంటింగ్ ప్రారంభమైన తొలి గంటలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆధిక్యం ఉంది. కానీ రౌండ్లు ముందుకు వెళ్లే కొద్దీ బీజేపీ పుంజుకుంది. గత ఎన్నికల్లో కూడా సాధ్యం కాని మెజార్టీ మార్క్ ను సాదించింది. ఓ రకంగా ఇది అసాధారణ విజయం ఎందుకంటే బీజేపీ విజయాన్ని ఒక్కరంటే ఒక్కరు కూడా అంచనా వేయలేదు. ప్రసిద్ధి చెందిన మీడియా సంస్థలన్నీ హర్యానాలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని చెప్పాయి. హర్యానాలో అన్ని ప్రసిద్ధి చెందిన ఎగ్జిట్ పోల్స్ సంస్థల అంచనాల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం యాభై స్థానాలను గెలుస్తుందని లెక్కలేశాయి.ఆ తర్వాత కొన్ని సంస్థలు 70 వరకూ తీసుకెళ్లాయి. కానీ ఎగ్జాట్ పోల్స్‌లో మాత్రం బీజేపీ దాదాపుగా యాభై సీట్లను సాధించిది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి నలభై సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ సారి మాత్రం అంత కంటే భారీ విజయం సాధించారు. దీంతో ఎగ్జిట్ పోల్స్ మాత్రం తప్పుగా తేలాయి. జన నాయక్ జనతా పార్టీ. 2019లో జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జేజేపీ పార్టీ సంచలనం సృష్టించింది.దుష్యంత్ చౌతాలా ఇండియన్ నేషనల్ లోక్ దళ్ నుంచి విడిపోయి పెట్టుకున్న పార్టీ అది. ఓంప్రకాష్ చౌతాలా మనవడు అయిన దుష్యంత్ చౌతాలా నేతృత్వంలోని పార్టీ పది సీట్లు సాధించింది. 14 శాతం ఓట్లను సాధించింది. ఆ పార్టీ ఇప్పుడు పూర్తిగా బలహీనపడటంతోపాటు సీట్లు, ఓట్లను కూడా భారీగా కోల్పోయింది. ఈ ఓట్లు అన్నీ బీజేపీ కి ట్రాన్స్ ఫర్ అయ్యాయి. ఇది హర్యానా ఎన్నికల్లో గేమ్ ఛేంజర్ గా మారింది. అలాగే అభ్యర్థుల ఎంపిక విషయంలోనూ బీజేపీ హైకమాండ్ మొహమాటానికి పోలేదు. సాధారణంగా హర్యానాలో ప్రభావం చూపే ప్రాంతీయ పార్టీ ఇండియన్ నే,నల్ లోక్ దళ్ కూడా పరిమిత స్థానాలకే పరిమితమయింది. ఫలితంగా బీజేపీ అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. హర్యానాలో బీజేపీ గత పదేళ్లలోఅధకారంలో ఉంది. బోలెడంత అధికార వ్యతిరేకత ఉంది. కానీ దాన్ని క్యాష్ చేసుకవడంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతమైంది. అధికారవ్యతిరేకత ఉన్నప్పటికీ ఇతరులకు ఓట్లు వేయడం వృధా అన్న భావనను కల్పించడంలో బీజేపీ విజయం సాధించింది. ఎలా చూసినా ఎలక్షనీరింగ్ చేయడంలో తమను మించిన పార్టీ లేదని బీజేపీ నిరూపించినట్లయింది. బీజేపీ విజయంలో.. ఆ పార్టీ వ్యూహాలదే కీలక పాత్ర. మరోసారి కాంగ్రెస్ వైఫల్యం స్పష్టంగా బయటపడింది.

హఠాత్తుగా మారిన ఫలితాల సరళి

ఎగ్జిట్‌పోల్స్ బోల్తాపడ్డాయి. ఎగ్జాట్స్ పోల్స్‌కు విరుద్ధంగా ఫలితాలు వస్తున్నాయి. హర్యానాలో కాంగ్రెస్ ఖాయం అనుకుంటే, కాషాయం దూకుడు పెంచింది. హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ కొడుతోంది. ఇక జమ్మూ కాశ్మీర్‌లో వచ్చేది బీజేపీ అని ఎగ్జిట్‌పోల్స్ ఊదరగొడితే, ప్రజలు మాత్రం ఇండియా కూటమికే పట్టం కట్టారు. ఈ ఫలితాల్లో ఆసక్తికర పరిణామాలు ఉన్నాయి.భారతీయ జనతా పార్టీ హర్యానాలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పరుగులు పెడుతోంది. ట్రెండ్స్‌లో బీజేపీ 48 స్థానాల్లో ముందంజలో ఉంది. అదే సమయంలో, 2014 నుండి కాంగ్రెస్ వరుసగా మూడో ఎన్నికల్లో ఓడిపోయినట్లు కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైనప్పుడు, కాంగ్రెస్ ట్రెండ్‌లలో 60 సీట్ల మార్కును దాటింది.దీంతో పార్టీ కార్యాలయంలో డప్పులు వాయించడం, స్వీట్లు పంచుకోవడం, బాణసంచా కాల్చి సంబరాలు మొదలు పెట్టారు. అయితే కౌంటింగ్ కొనసాగుతుండగా కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదు.హర్యానాలో ప్రారంభ పోకడలు కాలంతో పాటు ఎలా మారుతున్నాయో చూడవలసి ఉంది. ఎన్నికల ఫలితాలు ఇంకా ఖరారు కానప్పటికీ, బీజేపీ హఠాత్తుగా ఆధిక్యం సాధించిన తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. కాంగ్రెస్ ఓటమికి అతి పెద్ద కారణం ఫ్యాక్షనిజం. కుమారి శైలజ ఆగ్రహం బహిరంగంగానే బయటపడింది. అశోక్ తన్వర్ తిరిగి రావడం కూడా కాంగ్రెన్ నష్టాన్ని నియంత్రించలేకపోయింది. అంతేకాదు కాంగ్రెస్ అనేక స్థానాల్లో 10 సంవత్సరాల అధికార వ్యతిరేకతపై ఆధారపడటం కనిపించింది. ఇది కాకుండా, జూన్ 2024 లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఐదు సీట్లు గెలుచుకునే కాంగ్రెస్ కూడా చాలా ఉత్సాహంగా కనిపించింది.దీనికి తోడు రాజ్యాంగం, లోక్‌సభ ఎన్నికల్లో రిజర్వేషన్ల విషయంలో బీజేపీపై బాకా ఊపిన కాంగ్రెస్ హర్యానాలో అదే ట్రిక్ ప్లే చేసింది కానీ ఇక్కడ మాత్రం బీజేపీ వ్యూహాన్ని బద్దలు కొట్టలేకపోయింది. చాలా మంది కాంగ్రెస్ నేతలు తమ సొంత సీట్లకే పరిమితమయ్యారు. ఇది కాకుండా, ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నుండి వారిని చేర్చుకునే అంశం కూడా కొన్ని స్థానాల్లో కాంగ్రెస్‌కు హానికరంగా మారింది. బీజేపీ లబ్ధిదారుల వర్గాన్ని కాంగ్రెస్ చీల్చలేకపోయింది. అంతే కాకుండా కుస్తీలు, రైతుల సమస్య కాంగ్రెన్‌కు ప్రయోజనకరంగా కనిపించలేదు.ముఖ్యంగా కుమారి శైలజా అంశాన్ని బీజేపీ ఎన్నికల్లో ఎక్కువగా ప్రస్తావిస్తూ వచ్చింది. కుమారి శైలజ కోరుకున్నప్పటికీ అసెంబ్లీ టిక్కెట్ రాకపోవడం, సన్నిహితులకు తక్కువ టిక్కెట్లు రావడంతో బీజేపీ పెద్దఎత్తున అస్త్రంగా చేసుకుని ఎదురుదాడికి దిగింది. దళిత నేతలను కాంగ్రెస్ గౌరవించదన్న స్పష్టమైన సందేశం ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఎత్తి చూపడం కనిపించింది. లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని మార్చే కథనాన్ని ఎలా అమలు చేసిందో, శైలజాను బీజేపీ తన కౌంటర్ కథనంగా ఉపయోగించుకుంది. హర్యానాలో బీజేపీ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. దళితులను తనవైపుకు తీసుకురావడంలో విజయం సాధించినట్లే భావించవచ్చు.ఇక ఉద్యోగాలలో అవినీతి ఆరోపణ ధోరణిని ఆపడానికి బీజేపీ చాలా గట్టిగానే తన బాణీని వినిపించింది. భూపేంద్ర హుడా పదేళ్ల పదవీ కాలంలో డబ్బు చెల్లించి, స్లిప్పుల ఆధారంగానే ఉద్యోగాలు ఇచ్చారని, అంటే సిఫారసుల ఆధారంగానే ఉద్యోగాలు ఇచ్చారని ఎక్స్‌పెండిచర్ స్లిప్‌ల వ్యవహారాన్ని బీజేపీ జనంలోకి తీసుకుపోగలిగింది. ఇది మాత్రమే కాదు, ఈ ఉద్యోగాలు రోహ్తక్ ప్రాంతం. జాట్ కమ్యూనిటీ ప్రజలకు కూడా పరిమితం చేయడాన్ని ప్రస్తావించింది. తమ పదేళ్ల పాలనలో అవినీతి, వివక్ష లేకుండా అన్ని వర్గాలకు ఉద్యోగాలు ఇచ్చామని బీజేపీ పేర్కొంది. ఈ కథనంపై ప్రజల్లో కూడా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ఈ అంశం కూడా కీలక పాత్ర పోషిస్తుంది.మనోహర్ లాల్ ఖట్టర్ దాదాపు పదేళ్లపాటు హర్యానా ముఖ్యమంత్రిగా ఉన్నారు. అతను పంజాబీకు చెందిన వ్యక్తి. అలాగే జాట్ వర్సెస్ నాన్-జాట్ అనే వాదన తెరపైకి వచ్చింది. అయితే ఎన్నికలకు కొన్ని నెలల ముందు దీన్ని గ్రహించిన భారతీయ జనతా పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలు చేపట్టింది.

ఆయనను తొలగించిన తీరు ప్రజల్లో ఒక రకమైన సానుభూతిని రాబట్టుకోగలిగింది బీజేపీ. ఇలా చేయడం ద్వారా పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకతను తుదముట్టించేందుకు బీజేపీ ప్రయత్నించింది. అతని స్థానంలో ఓబీసీ వ్యక్తి నాయబ్ సింగ్ సైనీకి ప్రాధాన్యత ఇచ్చారు. నయాబ్ సైనీ ఖట్టర్‌కు సన్నిహితుడని, అతనికి ఇష్టమైన వ్యక్తి అని చెప్పొచ్చు. అయితే దీని ద్వారా బీజేపీ రెండు సందేశాలను ఇవ్వడానికి ప్రయత్నించింది. ఒక విషయం ఏమిటంటే, ఇది జాట్ వర్సెస్ నాన్-జాట్, ౹ాఃఅల విధానాన్ని అనుసరించడం దాని ప్రాధాన్యత. రెండవది, దీని ద్వారా మనోహర్ లాల్ ఖట్టర్‌తో సంతోషంగా లేని వారిని ఒప్పించే ప్రయత్నం జరిగింది. ప్రస్తుతం ట్రెండ్స్‌లో ముందున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, దాని వ్యూహం కూడా ఫలించిందని, జాట్ వర్సెస్ నాన్ జాట్ బైనరీలో జాట్‌యేతరులు బీజేపీతోపాటు నిలిచారని భావించవచ్చు.

# వ్యాపారానికి అడ్డెందుకని.. చెట్టుపై గొడ్డలి పెట్టు

**- 50 ఏండ్ల వృక్షాన్ని నరికేసిన వైనం**

**- ఆందోళన వ్యక్తం చేస్తున్న పర్యావరణ ప్రేమికులు**

హైదరాబాద్: రాత్రికి రాత్రీ బంజారాహిల్స్ కేబీఆర్ పార్క్ ఎదురుగా ఉన్నా జీహెచ్ఎంసీ ఫుట్ పాత్ మీదున్న చెట్టును తమ క్లినిక్ వ్యాపారానికి రోడ్డు మీద వెళ్లేవారికి చెట్టు, దాని కొమ్మలు కనిపించకుండా అడ్డువస్తున్నాయని ఏకంగా సుమారు 50 ఏళ్ల నాటి చెట్లను నరికేసిన, లగ్జరీ సికారా క్లినిక్స్, ఫెమినా ఫ్లాంట్ స్టూడియో సెలూన్ నిర్వాహకులు వృక్షాన్ని తొలగించారు. ఈ చెట్లునాటి సుమారు 50 సంవత్సరాలు పూర్తయ్యింది. అయితే రాత్రి సమయంలో సెలూన్, క్లినిక్ కు చెందిన నిర్వాహకులు రాఘవేంద్ర రెడ్డి, శిరీష్ ఆలపాటి అనేవ్యక్తులు రాత్రికి రాత్రి మెషిన్లతో ఈ భారీ వృక్షాలను కూల్చినట్లు స్థానికులు తెలిపారు. అంతకుముందు రోజు కేబిఆర్ పార్క్ అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకొని ఈ భారీ వృక్షాలను నరకవద్దని వాళ్లను హెచ్చరించారు. సాయంత్రం పచ్చగా ఉన్న చెట్లు ఉదయాన్నే నేలమట్టం కావడం చూసి స్థానికులు సెంటిమెంటుతో రగిలిపోతున్నారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసేందుకు అటవీ శాఖ అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. సమాచారం తెలుసుకున్న బంజారాహిల్స్ పోలీసులు నేలకూల్చిన భారీ వృక్షాలను పరిశీలించారు. ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కేబీఆర్ పార్కులోని అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# మళ్లీ లోయర్ డ్యామ్ గేట్లు ఎత్తివేత

కరీంనగర్: గత 25 రోజుల్లో మూడోసారి లోయర్ మానేర్ డ్యామ్ గేట్లు ఎత్తారు. వర్షాలకు ముందు నంది పంప్ హౌస్ ద్వారా రోజుకు ఒక టీఎంసీ నీటిని మిడ్ మానేర్ కు అక్కడి నుంచి లోయర్ మానేరుకు విడుదల చేశారు. ఈ నీటిని వృద్ధాగా వదులుతున్నారని విమర్శలు వస్తున్నాయి.పాతిక రోజుల్లో ముచ్చటగా మూడోసారి కరీంనగర్ సమీపంలోని లోయర్ మానేర్ డ్యామ్ గేట్లత్తారు. రెండు గేట్లు ఎత్తి 5000 క్యూసెక్కుల నీటిని దిగువ మానేరు వాగులోకి వదిలారు. మిడ్ మానేర్ నుంచి 12 వేల క్యూసెక్కుల నీరు ఎల్ఎండీకి చేరుతుంది. వర్షాలు వరదలతో వచ్చిన నీళ్ల కంటే ఈసారి ఎత్తిపోసిన నీళ్లతోనే ఎల్ఎండీ నిండు కుండను తలపిస్తుంది.వర్షాకాలం ప్రారంభమై రెండు నెలల వరకు లోయర్ మానేర్ డ్యామ్ లో నీళ్లు డెడ్ స్టోరేజ్ లో ఉన్నాయి. జులై ఆగస్టులో ఆశించినంత స్థాయిలో వర్షాలు లేకపోవడంతో ఎల్ఎండీకి వరద రాలేదు. ఆగస్టు మొదటి వారం వరకు ఎల్ఎండీలో కేవలం 5 టీఎంసీల నీరు మాత్రమే ఉండేది. కరీంనగర్ నగరం తో పాటు సిద్దిపేట, మానకొండూర్, నియోజకవర్గాలకు తాగునీటి సమస్య తప్పదనే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నంది మేడారం పంప్ హౌస్ ద్వారా రోజుకు ఒక టీఎంసీ నీటిని మిడ్ మానేర్ రిజర్వాయర్ కు ఎత్తిపోశారు.ఎత్తిపోసిన నీటిని మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి వదిలారు. దాదాపు రోజుకు ఒక టీఎంసీ చొప్పున ఎల్ఎండీకి తరలించి నీటి మట్టం 15 టీఎంసీలకు చేర్చారు. ఇక తాగునీటి కష్టాలు ఉండవని భావించిన తరుణంలో అల్పపీడన ప్రభావంతో విస్తారంగా కురిసిన వర్షాలతో భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో ఎల్ఎండీ ఆగస్టు చివరి వారంలో పూర్తిస్థాయిలో నిండింది. వరద పోటెత్తడంతో ఎత్తిపోసిన నీరు ఖరీదైనది కావడంతో వృధా చేయకుండా కాకతీయ కాలువకు వదిలారు.24 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల ఎల్ఎండీలో ఆగస్టు చివరి వారం వరకు సగం కూడా నిండ లేదు. పది టీఎంసీలకు పైగా ఎత్తిపోసిన నీటిని మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీ వదలడంతో జలకళ సంతరించుకుంది. అల్పపీడన ప్రభావాలతో కురిసిన వర్షాలతో ఎగువ మానేర్, మిడ్ మానేర్, లోయర్ మానేర్ డ్యామ్ లు పూర్తి స్థాయిలో నిండాయి. ఎత్తిపోసిన నీళ్లు ఖరీదైనవి కావడంతో వృధా చేయకుండా అధికారులు ఆచీతూచి వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ లో తొలిసారి రెండు గేట్లు ఎత్తి ఐదు వేల క్యూసెక్కుల నీటిని దిగువ మానేర్ వాగులోకి విడుదల చేసి గంటన్నరలోపే గేట్లు మూసేశారు.రెండోసారి సెప్టెంబర్ 29న రెండు గేట్లు ఎత్తి 5202 క్యూసెక్కుల నీటిని దిగువ మానేర్ లోకి విడుదల చేశారు. కాకతీయ కెనాల్ ద్వారా 3500 క్యూసెక్కులు వదిలారు. 12 గంటల పాటు గేట్లెత్తి నీటి వదిలిన అధికారులు ఆ తర్వాత గేట్లు మూసేశారు. ప్రస్తుతం మిడ్ మానేరు నుంచి సుమారు 12 వేల క్యూసెక్కుల నీరు వచ్చి ఎల్ఎండీకి చేరుతుండడంతో ఎల్ఎండీ పూర్తిస్థాయిలో నిండింది. ప్రస్తుతం రెండు గేట్లు ఎత్తి 5000 క్యూసెక్కుల మానేరు వాగులోకి వదిలారు.

మరో 5 వేల క్యూసెక్కుల నీటిని కాకతీయ కాలువకు విడుదల చేస్తున్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోసిన ఖరీదైన వాటర్ వృధాగా వదులుతున్నారనే ఆందోళన వ్యక్తం అవుతుంది. ఎత్తిపోసిన నీటిని వృధా చేయకుండా స్టోరేజ్ చేయాల్సింది పోయి మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి తరలించిన నీటిని ఎల్ఎండీ నుంచి వృధాగా మానేరు వాగులోకి వదలడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా అధికారులు నీటిని వృధా చేయకుండా మిడ్ మానేరు నుంచి ఎల్ఎండీకి నీటి విడుదలను ఆపి, ఎల్ఎండీ వాటర్ వృధా చేయకుండా కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కనికరం లేని కొడుకులు....

**- తల్లిని నిరాదరిస్తున్న కొడుకులు.**

**- సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించిన వృద్ధురాలు.**

జగిత్యాల: జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన బొల్లారపు నర్సమ్మ( 80) అనే వృద్ధురాలికి 5గురు కొడుకులున్నా వారు నిరాదరిస్తూ పోషణ,వైద్య ఖర్చులు పెట్టక పోవడంతో ఆనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితిలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది. సత్తయ్యఅనే కొడుకు తాను ప్రైవేట్ ఆస్పత్రిలో స్వీపర్ గా పని చేస్తూ జీవాణాదారం కోసం కూడబెట్టుకున్న రూ.5 లక్షలను కొట్టి తీసుకొని ఏళ్లు గడుస్తున్నా ఇవ్వడం లేదని, ఇవ్వమంటే కొట్టుతూ చంపుతానని బెదిరిస్తున్నాడని,పోలీసు స్టేషన్ కి వెళ్ళితే ఎలాంటి చర్యలు ఆ కొడుకు పై తీసుకోవడం లేదని ,ఆ కోడలు సైతం వేధింపులకు గురి చేస్తోందని రోదిస్తూ చెప్పడంతో హరి ఆశోక్ కుమార్ వివిధ వృత్తి పనుల తో జీవిస్తున్న ఆ కొడుకులతో ఫోన్ ద్వారా ప్రశ్నిస్తే స్పందించలేదు.ఈ నేపథ్యంలో ఆ వృద్ధురాలిని ఆర్డీవో పరిపాలనా అధికార తఫజుల్ హుస్సేన్ వద్దకు తీసుకెళ్లి వయో వృద్ధుల రక్షణ చట్టం కింద కేసు దాఖలు చేశారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్,కండ్లే గంగాధర్,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 **SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**